Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 174 పేజీలు - 08

శనివారం, సెప్టెంబర్ 16, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# తెలంగాణలో చారిత్రక ఘట్టం

- తెలంగాణలో ఒకేసారి 9 వైద్య కళాశాలలు ప్రారంభం
- ఏడాదికి 10 వేల మంది వైద్యులు బయటకు
- గొప్ప రోజుగా అభివర్ణించిన కేసీఆర్
- దేశ ఆరోగ్య భద్రతకు పనిచేస్తారన్న సీఎం కేసీఆర్

**తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో 9 మెడికల్ కాలేజీలు ప్రారంభించుకోవడం రాష్ట్ర చరిత్రలో ఉజ్వలమైన దినం ఇది అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఒకేసారి తొమ్మిది వైద్య కళాశాలలు ప్రారంభించుకోవడం సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘట్టం అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రగతి భవన్ నుంచి వర్చువల్ విధానంలో ఒకేసారి 9 మెడికల్ కాలేజీలను సీఎం కేసీఆర్ ప్రారంభించారు. కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాం జిల్లాల్లో ఈ కాలేజీలు ఏర్పాటు కాబోతున్నాయి.**






హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. రాష్ట్రంలో ఒకేసారి 9 వైద్య కళాశాలలను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రారంభించారు. రాష్ట్రంలో మొత్తం 26 మెడికల్ కాలేజీలు అందుబాటులోకి వచ్చాయని.. వీటి నుంచి ఏడాదికి 10 వేల వైద్యులు తయారవుతారని సీఎం కేసీఆర్ తెలిపారు. ఈ డాక్టర్లు రాష్ట్రంలోనే కాకుండా.. దేశ ఆరోగ్య భద్రత కోసం పనిచేస్తారని ఆయన చెప్పారు. జనగామ, భూపాలపల్లి, వికారాబాద్, సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి జిల్లా కేంద్రాలలో కొత్తగా నిర్మించిన మెడికల్ కాలేజీలను సీఎం కేసీఆర్ శుక్రవారం (సెప్టెంబర్ 15) మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. సీఎం కేసీఆర్‌తో పాటు సీఎస్ శాంతికుమారి, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆయా జిల్లా కేంద్రాల్లో స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. తాజాగా ప్రారంభించిన కాలేజీలతో రాష్ట్రంలో మొత్తం మెడికల్ కాలేజీల సంఖ్య 26కి చేరిందని సీఎం కేసీఆర్ తెలిపారు. వచ్చే ఏడాది మరికొన్ని మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క మెడికల్ కాలేజీ ఏర్పాటుతో వైద్య విద్య, వైద్యంతో పాటు అభివృద్ధి, ఉపాధి అనే 4 లక్ష్యాలు నెరవేరుతాయని 6లో

# ఆ ఒక్క రాష్ట్రంతో ఇండియా కూటమికి తిప్పలే

- బిహార్, మహారాష్ట్ర, జమ్మూ అన్నీ ఒకే
- ఆ ఒక్క రాష్ట్రంలో సీట్ల పంపకం పెద్ద సవాల




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) జట్టు కట్టినా, పొత్తు పెట్టినా ఓ పార్టీల మధ్యనైనా సీట్ల పంపకం అనేది పెద్ద పంచాయితీ. కూటమిలోని పార్టీలు సమ ఉజ్జీలుగా ఉంటే సీట్ల పంపకం, అభ్యర్థుల ఎంపిక మరింత సవాలుగా ఉంటుంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఎలాగైనా గద్దె దించాలని ఇండియా పేరుతో జట్టు కట్టిన 28 పార్టీల మధ్య సీట్ల పంపకం అనేది ఏమంత సులభంగా అయ్యేలా లేదు. ఈ కూటమిలో కొన్ని పార్టీల మధ్య, మరీ ముఖ్యంగా కొన్ని రాష్ట్రాల్లో సీట్ల పంపకం చాలా కఠినంగా ఉండనుంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 28 పార్టీల కూటమి సీట్ల పంపకాన్ని ఫైనల్ చేసేందుకు చేరువైనట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నెలాఖరులోగా తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అయితే కొన్ని రాష్ట్రాల్లో కూటమి పార్టీల మధ్య సీట్ల పంపకంలో పెద్దగా ఇబ్బందులు ఎదురుకాకపోవచ్చు. మహారాష్ట్రలో కాంగ్రెస్, ఎన్సీపీ, శివసేన ఇప్పటికే మిత్రపక్షాలుగా ఉన్నాయి. బిహార్, జమ్మూ కశ్మీర్ లో కూడా ఇలాంటి పరిస్థితే ఉంది కాబట్టి పెద్దగా ఇబ్బందులు రాకపోవచ్చు. కానీ కొన్ని రాష్ట్రాల్లో సీట్ల పంపకం మాత్రం సవాలుగా మారనుంది. బెంగాల్ లో అధికార తృణమూల్, 6లో

# స్కిల్ డెవలప్ మెంట్‌లో స్కామ్ జరగలేదని నిరూపిస్తా

- నారా లోకేష్ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్) విజయవాడ పలు కళాశాలల్లో విద్యార్థులపై పోలీసుల జులుం దుర్మార్గమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ (ట్విటర్)వేదికగా ఆయన జగన్ ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెట్టారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా శాంతియుతంగా ఆందోళన చేయాలనుకున్న విజయవాడ విద్యార్థులపై పోలీసుల జులుం దుర్మార్గం అన్నారు. జగన్ రెడ్డి పాలన ఎమర్జెన్సీని తలపిస్తోందని 6లో

# కోర్టుకు హాజరైన బండి సంజయ్

- గంగుల ఎన్నిక వివాదం
- బండి సంజయ్ క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తి
- ఈ 20న తదుపరి విచారణ 6లో



# విద్యార్థులు గొప్ప డాక్టర్లు కావాలి

మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవంలో సీఎం జగన్

- ఏపీలో 5 మెడికల్ కాలేజీలు ప్రారంభం
- సీఎం జగన్ చేతుల మీదుగా శ్రీకారం
- వచ్చే ఏడాది మరో 5 కాలేజీలు సిద్ధం




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో ఒకేసారి ఐదు మెడికల్ కళాశాలల ప్రారంభానికి శ్రీకారం చుట్టారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్. విజయనగరం జిల్లా కేంద్రంలో నిర్మించిన వైద్య కళాశాలను శుక్రవారం నేరుగా ప్రారంభించారు అనంతరం మచిలీపట్నం, రాజమండ్రి, ఏలూరు, నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలను వర్చువల్ ద్వారా ఆరంభించారు ఆ తర్వాత ఐదు కళాశాలల విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. వైద్య కళాశాలలో స్కిల్ ల్యాబ్, బయోకెమిస్ట్రీ ల్యాబ్, అనాటమీ మ్యూజియంలను పరిశీలించారు. దేవుడి దయతో రాష్ట్రంలో ఓ మంచి కార్యక్రమం చేస్తున్నామన్నారు సీఎం జగన్. ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులంతా గొప్ప డాక్టర్లు కావాలని జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్యం వచ్చాక ఏపీలో కేవలం 11 మెడికల్ కాలేజీలే ఉన్నాయని అందుకే ఈ 11 మెడికల్ కాలేజీలకు మరో 17 మెడికల్ కాలేజీలను చేర్చి 28 మెడికల్ కాలేజీల దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఓ మెడికల్ కాలేజీ ఉండబోతోందని ఇవాళ ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభించుకున్నామని వచ్చే ఏడాది మరో ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తామన్నారు. ఆ మరుసటి ఏడాది మరో ఏడు కాలేజీలు 6లో

# సుప్రీంలో బిగ్ రిలీఫ్

- కానీ విచారణకు వెళ్లాల్సిందే
- కవితకు మరో పది రోజులు గడువు
- సుప్రీంకోర్టుకు తెలిపిన ఈడీ



న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పిటీషన్ సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈడీ అధికారాలను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటీషన్ ను ఈ నెల 26వ తేదీకి వాయిదా పడింది. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా నోటీసులు ఎలా ఇస్తారంటూ కవిత ఈ పిటీషన్ ను దాఖలు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనకు ఇచ్చిన సమన్లను రద్దు చేయాలని ఆమె పిటీషన్ లో కోరారు. నళిని చిదంబరానికి ఇచ్చిన వెసులుబాటు తనకు ఇవ్వాలని కవిత తన పిటీషన్ లో కోరారు. సుప్రీంకోర్టు ఇదివరకు కొన్ని ఆదేశాలు జారీ చేసిందని అందులో మహిళల్ని విచారణ కోసం ఒత్తిడి చేయవద్దని పేర్కొందని కవిత తరఫు లాయర్ వాదించారు. ఈ మధ్యంతర ఉత్తర్వులు కొనసాగుతాయని కోర్టు చెప్పిందని 6లో

# పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి రెడీ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను కేసీఆర్ శనివారం ప్రారంభించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టును ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నేడు నార్లాపూర్ ఇన్‌టేక్ వెల్ వద్ద బటన్ నొక్కి బాహుబలి పంప్ ద్వారా కృష్ణా జలాలను ఎత్తిపోయనున్నారు. నీటిని వందల మీటర్ల ఎత్తుకు ఎత్తిపోసేందుకు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో ఉపయోగించిన మహాబాహుబలి మోటర్లకు ఎక్కడా అంతరాయం కలుగకుండా కొత్త విద్యుత్తు వ్యవస్థనే ఏర్పాటు చేశారు. ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తి ఒకవైపు నుంచి విద్యుత్తు నిలిచిపోయినా మరో దిశ నుంచి కరెంట్‌ను అందించడం ద్వారా నిరంతరాయంగా ప్రాజెక్టును నడిపించేలా ఏర్పాట్లు చేసింది.

**బాహుబలి మోటార్లు రెడీ**

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులో నీటిని ఎత్తి 6లో

# సీట్ల లెక్క తేల్చేస్తారా.?

## ఎన్నికల యుద్ధం ప్రకటిస్తారా.?

- నేడు జనసేన కీలక భేటీ



అమరావతి (ప్రశ్న న్యూస్) జనసేన అధినేత పవన్ కల్యాణ్ దూకుడు పెంచారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. ఈ వ్యాఖ్యలతో ఏపీ రాజకీయాలు మారిపోయాయి. మొన్నటి వరకు ఎటూ తేల్చుకోలేని పవన్ కల్యాణ్ సెంట్రల్ జైలులో చంద్రబాబును కలిసిన తర్వాత వ్యూహాన్ని మార్చేశారు. బీజేపీతో పొత్తులో ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీతో కలిసి బరిలోకి దిగుతామని స్పష్టం చేశారు. పొత్తులపై కీలక వ్యాఖ్యలు చేసిన తర్వాత జనసేనాని శనివారం పార్టీ నేతలతో విస్తృత స్థాయి నిర్వహించనున్నారు. 6లో

# ఆ రెండు బిల్లులు ప్రవేశపెట్టండి

- మోదీకి సీఎం కేసీఆర్ కీలక లేఖలు
- ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాలని లేఖ
- 2014లోనే బీసీ రిజర్వేషన్‌కు తెలంగాణ తీర్మానం చేసిందని వెల్లడి
- ఈ రెండు బిల్లులు తీసుకువచ్చేలా పార్లమెంట్‌లో ఒత్తిడి చేయాలని ఎంపీలకు సూచన



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఈనెల 18 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సీఎం కేసీఆర్ కీలక లేఖలు రాశారు. చట్టసభల్లో బీసీలు, మహిళలకు రిజర్వేషన్ల బిల్లులు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ కేసీఆర్ లేఖలు రాశారు. చట్టసభల్లో బీసీలకు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ తీర్మానం చేసింది. ఈ రెండు బిల్లులను 6లో

# కేరళలో నిపా వైరస్ కలవరం

- కరోనా కంటే చాలా ప్రమాదకరమన్న ఐసీఎంఆర్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కరోనా వైరస్ కంటే నిపా వైరస్ ప్రమాదకరమైనదని భారత వైద్య పరిశోధన మండలి స్పష్టం చేసింది. కేరళ రాష్ట్రంలో నిపా వైరస్ వ్యాప్తి ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఆందోళనకు దారితీసింది. నిపా వైరస్ కారణంగా కేరళలో ఇప్పటికే ఇద్దరు మృతి చెందారు. అయితే, నిపా వైరస్ సోకిన వారు మరణించే అవకాశాలు చాలా ఎక్కువని ఐసీఎంఆర్ వెల్లడించింది. ఇది 40-70 శాతం మధ్య ఉంటుందని తెలిపింది. అయితే, ప్రపంచాన్ని వణికించిన కోవిడ్ 19 సోకినవారు 6లో

# ఈడీ కొత్త బాస్‌గా రాహుల్ నవీన్

- ముగిసిన సంజయ్ మిశ్రా పదవీ కాలం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ డైరెక్టర్ సంజయ్ కుమార్ మిశ్రా పదవీ కాలం శుక్రవారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో 1993 బ్యాచ్ ఇండియన్ రెవిన్యూ సర్వీస్ అధికారి రాహుల్ నవీన్‌ను న్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తాత్కాలిక డైరెక్టర్‌గా నియమితులయ్యారు. రెగ్యులర్ డైరెక్టర్ నియామకం 6లో

ప్రజాప్రశ్న
హైదరాబాద్, శనివారం 16, సెప్టెంబర్ 2023

## చంద్రబాబు నాయుడు అరెస్ట్ అప్రజాస్వామ్యం

## మైనంపల్లి హనుమంతరావు



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టును మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఖండించారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రిగా అపార అనుభవములతో పాటు ఐటీ రంగంలో అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు అన్నారు. 73 సంవత్సరాల వయసుగల చంద్రబాబు నాయుడు అరెస్టు విచారణ అప్రజాస్వామ్యంగా ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణిలా కనబడుతుందని ఆయన అన్నారు.

## మండపాలకు అనుమతులు తప్పనిసరి

## 1టౌన్ సీఐ కరుణాకర్

### డీజేలకు అనుమతులు లేవు



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) కొత్తగూడెం 1టౌన్ పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు అనుమతులు తప్పని సరి అని, డీజే సౌండ్ సిస్టమ్ కు అనుమతులు లేవని శుక్రవారం కొత్తగూడెం 1టౌన్ సీఐ ఎం. కరుణాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వినాయక చవితి పండుగ నియమాలను వివరించారు. వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహా ప్రతిష్ఠ, పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుగా ఐదుగురు అంతకంటే ఎక్కువ మందితో ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రోడ్లపైకీ వచ్చే విధంగా కాకుండా వీదుల్లో భక్తులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. కమిటీలు ఏర్పాటు చేసుకుని కమిటీ పూర్తి వివరాలతో అనుమతుల కోసం అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. వీదుల్లో వాడల్లో మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, ఎన్ని అడుగుల విగ్రహం, ఎంత స్థలం, కమిటీ సభ్యులు, స్థలం ఎవరిదనే అంశాన్ని దరఖాస్తులు పొందుపరచాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రైవేటు స్థలాల్లో ఏర్పాటు చేస్తే సంబంధిత స్థల యజమాని నుంచి అనుమతి పత్రం కూడా పొందుపరచాల్సి ఉంటుందని తెలిపారు. ఇక మైక్, సౌండ్ సిస్టం కోసం పోలీస్ శాఖ అనుమతి, విద్యుత్ వినియోగం కోసం విద్యుత్ శాఖ అనుమతి కూడా తప్పనిసరి కావాలని కోరారు. వాడవాడలో వినాయక మండపాలు ఏర్పాటు చేసి తొమ్మిదిరోజులపాటు గణనాధుడికి పూజలు నిర్వహించనున్న నేపథ్యంలో, గణేష్ మండలాల ఏర్పాటుకు పలు శాఖల అనుమతులు తప్పనిసరిగా పొందాల్సి ఉంటుందని తెలిపారు.

## భూకబ్జాపై కుర్ర లింగయ్య బహిరంగ చర్చకు సిద్ధమా?

### జల్లారం సర్పంచ్, జగన్నాథం హరీష్



మంథని( ప్రశ్న న్యూస్) ఎరుకల ఏకలవ్య సంఘం పేరుతో అవినీతి,భూ కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని రామగిరి మండలం జల్లారం సర్పంచ్ జగన్నాథం హరీష్ మంథని మున్సిపల్ కౌన్సిలర్ కుర్ర లింగయ్యను ఒక ప్రకటనలో హెచ్చరించారు.మంథని రెవిన్యూ పరిధిలోని సర్వే నెం.314 ప్రభుత్వ భూమిలో ఏకలవ్య ఎరుకల సంఘానికి 0.11 గుంటల భూమిని 2007 సంవత్సరంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గంకు సంబందించిన తొమ్మిది మండలాలకు ఉమ్మడిగా కేటాయించడం జరిగింది. నియోజకవర్గంలోని ప్రతి గ్రామమంలోని నా ఎరుకల కుటుంబ సభ్యులకు ఇట్టి సంఘం భూమిలో పూర్తి హక్కు దారులు. నేను ఏ రోజు కూడా సంఘం భూమి పై తప్పుడు ఆరోపణలు చేయలేదు. కానీ మంథని మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ కుర్ర లింగయ్య సంఘాన్ని అడ్డం పెట్టుకొని సంఘం ప్రక్కన ఉన్న ప్రభుత్వ(నిషేధిత) భూమిని అక్రమంగా కబ్జా చేసి దాన్ని కాపాడుకోవడానికి తప్పుడు పత్రాలు సృష్టించి, రెవెన్యూ రికార్డ్స్ నందు టాంపరింగ్ కు పాల్పడడం జరిగింది. దీని పై ప్రశ్నించిన నా పై తప్పుడు ఆరోపణలు చేయడం జరిగింది. కుర్ర లింగయ్య చేసిన అవినీతి భూ కబ్జాను సాక్షాధారాలతో బహిరంగ పరిచేందుకు తాను చర్చకు తాను సిద్ధమని, కుర్ర లింగయ్య కూడా బహిరంగ చర్చకు సిద్ధమై రావాలని జల్లారం సర్పంచ్ జగన్నాథం హరీష్ సవాల్ విసిరాడు.

## ఎల్ఓసీ పత్రం అందజేసినా

## జెడ్పీ చైర్మన్ పుట్ట మధు




మంథని ( ప్రశ్న న్యూస్ ) మంథని నియోజక వర్గం మల్హర్ మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన బాణాల లక్ష్మి ఆనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా కెసిఆర్ సహాయ నిధి ద్వారా మంజూరైన ఎల్ఓసీ పత్రాన్ని లక్ష్మి కుటుంబ సభ్యులకు అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం సాయం అందించాలని చైర్మన్ పుట్ట మధూకర్‌ను లక్ష్మి కుటుంబ సభ్యులు కోరగా ఆయన స్పందించిన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2.50లక్షల విలువ చేసే ఎల్ఓసీ పత్రం మంజూరీ చేయించారు. అయితే లక్ష్మి పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ మృతి చెందగా పుట్ట మధూకర్ ప్రత్యేక చొరవ తీసుకుని ఎల్ఓసీ ద్వారా మంజూరైన రూ.2.50లక్షలను వైద్య ఖర్చులను వినియోగించేలా చర్యలు తీసుకుని ఆ కుటుంబానికి ఆస్పత్రిలో పైసా ఖర్చు లేకుండా చేసి తన ఉదారతను చాటుకున్నారు.

# జడ్పీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యేలు పేదల వైద్యం గాలికి వదిలేశారు.

### ప్రభుత్వ ఆసుపత్రికి పక్కా భవనం లేకపోవడం నాయకుల అసమర్ధ పాలనకు నిదర్శనం.

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

మంథని( ప్రశ్న న్యూస్ ) పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని సామాజిక అర్యోగ కేంద్రం గవర్నమెంట్ హాస్పిటల్ ను ఈరోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సందర్శించి, పలువురు రోగులని పరామర్శించి, హాస్పిటల్ అందుతున్న సేవలు, సిబ్బంది పని తిరును అడిగి తెలుసుకున్నారు, అనంతరం వైద్యులతో హాస్పిటల్ లో అందిస్తున్న సేవలు, ఆధునిక పరికరాల తీరును,అడిగి తెలుసుకున్నారు అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ. మంథని ప్రాంతంనుండి ప్రధాన మంత్రి, స్పీకర్, మంత్రి, జడ్పీ చైర్మన్ గా పదవులు అనుభవించి, ఒక మంచి హాస్పిటల్ కట్టించలేకపోవడం మంథని ప్రాంతానికి వీరి అసమర్ధ పాలనకు నిదర్శనం, నిధులు తీసుకొని వచ్చి కొత్త భవనం నిర్మించే చిత్త శుద్ధి నాయకులకు లేదా? గత ఎన్నికల్లో స్వయానా సీఎం కేసీఆర్ వంద పడకల స్పెషాలిటీ హాస్పిటల్ కట్టిస్తామని హామీ ఇచ్చారు, ఇప్పటివరకు హామీని నెరవేర్చలేదని, ఈ హాస్పిటల్ భవనం శిథిలావస్థలో ఉన్న పట్టించుకోకుండా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు, కేవలం ఒక డాక్టర్ మాత్రమే అందుబాటులో ఉన్నారు, ఉన్న ఒక హాస్పిటల్ లో వసతులు సరిగా లేక, చిన్న వ్యాధులకు మాత్రమే చికిత్స అందిస్తున్నారు , ఎమర్జెన్సీ సేవలు, అందుబాటులో లేక, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు, ఈ సీజనల్ లో వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెంది అవకాశం ఉందిఈ ప్రాంతం లో ఒక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తప్పకుండా నిర్మించాల్సి ఉండే కానీ పాలకుల నిర్లక్ష్యం వల్ల నిర్మించలేకపోయారు, బిజెపి పార్టీ అధికారంలోకి మంథని ప్రాంతంలో మల్టీస్పెషల్ హాస్పిటల్ ను నిర్మిస్తామని రోజురోజుకీ రక్త కణాలు తగ్గి చాలామంది హాస్పిటల్లో సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నారు కనుక మరింత సిబ్బందిని, మెరుగైన వైద్య సేవలను అందించాలని బిజెపి పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు ఈకార్యక్రమంలో.జిల్లా అధికార ప్రతినిధి పోతారవేణి క్రాంతి కుమార్, అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, పట్టణ ఇంచార్జ్ సబ్బని సంతోష్,



రామగిరి ఇంచార్జ్ ఎడ్ల సదశివ్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల సాగర్, పట్టణ ఉప అధ్యక్షులు గురువేష్,మండల ఉపాధ్యక్షులు రేపాక శంకర్, మహిళ మోర్చా మండల అధ్యక్షులు బోసెల్లి మౌనిక,సీనియర్ నాయకులు కోరబోయిన మల్లిక్, చిదురాల మధుకర్ రెడ్డి,దోడిపట్ల శంకర్, తోటనాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ

మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని కి చెందిన సహయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరుపేద కుటుంబానికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. విజయగిరి సుధీర్ – కీర్తి పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబం అయిన మంథని మునిసిపాలిటీ పరిధిలోని కుచిరాజ్ పల్లి గ్రామానికి చెందిన రాంబాబుకి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ మేడగొని వెంకటేష్, వైస్ చైర్మన్ బొడ్డు



సతీష్, కార్యదర్శి బుద్ధర్తి సతీష్ కుమార్, కోశాధికారి కొమురోజు సురేష్, డైరెక్టర్లు ఐతు డేవిడ్, నార్ల విజయ్ భాస్కర్, సభ్యులు అరెల్లి సాగర్, దండు రమేష్, రాపర్తి అఖిల్ పాల్గొన్నారు.

## కాఫీడ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో

## మెగా మెడికల్ క్యాంపు




వాజేడు (ప్రశ్న న్యూస్) వాజేడు మండలం ఇప్పగూడెం గ్రామంలో వంద మందికి మెడికల్ కిట్ అందజేయటం జరిగింది సీజనల్ వ్యాధుల గురించి డాక్టర్ మధుకర్ వివరించి తెలియజేసినారు మరియు సంస్థ డైరెక్టర్ లుర్ద్ రాజు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని శుభ్రత ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి లోకల్ సర్పంచ్ విజయలక్ష్మి ఏఎన్ఎం నాగేంద్రకుమారి శేఖర్ సంస్థ మండల కోఆర్డినేటర్ కామేష్ వెంకటాపురం మండల కోఆర్డినేటర్ హనుమంత్ రెండు మండలాల స్టాఫ్ సరూప రమాదేవి భాస్కర్ ప్రసాద్ ఉష ఇందిరా ప్రశాంత్ సుజల పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

### - బీసీ ఐక్యవేదిక,బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు చైర్మన్ భేరి రామచందర్ యాదవ్,ఆర్కే సాయన్న ముదిరాజ్.



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని బీసీ ఐక్యవేదిక,బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు, భేరి రామచందర్ యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్ లు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని శుక్రవారం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల సంఖ్యను భర్తీ చేయాలని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు.

పాఠశాల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని మధ్యాహ్న భోజనములో నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విమలకు మంత్రి సబితా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి ప్రతి ఒక్కరికి విద్యను అందించేందుకు నిర్బంధ విద్యను అమలు చేస్తుందని, స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ లతోపాటు సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజనాన్ని అందిస్తున్న విషయాన్ని వారికి గుర్తు చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జేఏసీ చైర్మన్ పట్లోళ్ల శ్రీరామ్ యాదవ్, కుడుమూరు స్కూల్ కమిటీ చైర్మన్ వెంకటస్వామి గౌడ్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ గౌడ్, వార్డ్ మెంబర్ బబ్బాయి,వెంకట్ రెడ్డి బంటు రాములు, రఘురాములు యాదవ్, రాజు గౌడ్,శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఆటల పోటీలకు అంజిరెడ్డి స్కూల్

### -పోటీలకు ఎంపికైన విద్యార్థులు




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జోన్ స్థాయి కోకో వాలీబాల్ ఆటల పోటీలలో శేరిలింగంపల్లి, మదీనాగూడ లోని కళ్లెం అంజిరెడ్డి స్కూల్ విద్యార్థులకు అరుదైన అవకాశం దక్కిందని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శైలజ అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు రంగారెడ్డి జిల్లా స్థాయిలో లింగంపల్లి జోన్ స్థాయి తరపునుండి వివిధ ఆటల పోటీలకు 28 మంది క్రీడాకారులు ఎంపిక కావడం జరిగిందన్నారు. అందులో కోకో,వాలీబాల్,పోటిల్లో తమ స్కూల్ విద్యార్థులు విజయం సాధించారని తెలిపారు. క్రీడల ద్వారానే విద్యార్థులు తమ ప్రతిభా, పాటవాలు వెలికి వస్తాయన్నారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ శారీరక ఆరోగ్యంతో పాటు క్రీడలలో రాణించి,దేశ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయురాలు వాహిని,శిక్షకులు శేఖర్,శ్రావణ్, ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాశిలి చంద్రశేఖర్ ప్రసాద్ జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రముఖ బిల్డర్, సంఘసేవకులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ జన్మదిన వేడుకను ఆయన అభిమానులు,నాయకులు శుక్రవారం మదీనాగూడలోని ఆయన కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారులు,బిఆర్ఎస్ నాయకులు గుర్ల తిరుమలేష్, బాబూమోహన్ మల్లేష్,పల్లపు యాదయ్య,కంది జ్ఞానేశ్వర్ ల ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాలతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు భవిష్యత్తులో ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని, రాజకీయంగా ఉన్నత స్థానంలో చేరుకోని, ప్రజలకు మరింత విస్తృతంగా సేవచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు,స్నేహితులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో రాణించాలి

## అప్పుడే మహిళా సాధికారత సాధ్యమన్న

### -కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనిలో రాజాయోగ బ్రహ్మ కుమారిస్ మహిళ విభాగంలో ఎర్పాటు చేసిన కుటుంబ పోషణలో మహిళ పాత్ర అనే కార్యక్రమంలో చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి రాణించినప్పుడే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. మహిళలు కుటుంబంలో కిలక పాత్ర పోషించడం జరుగుతుందని వారు ఎప్పుడైతే కుటుంబ కోసం కష్టపడుతారో అప్పుడే పురుషులు జివితంలో ముందుకు సాగుతారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత లక్ష్యంగా జి హెచ్ ఎం సి ఎన్నికల్లో మహిళలకు యాబై శాతం సిట్లు కేటాయించిందన్నారు. మహిళల రక్షణకు భరోసా సెంటర్లు,షి టిం ఎర్పాటు చేయడం జరిగిందని ఆదేవిధంగా వ్యాపార రంగాల్లో రాణించాలనుకునే వారి కోసం ప్రత్యేకంగా వి హబ్ ఎర్పాటు చేయడం జరిగిందన్నారు.

# మట్టి మనుషులను విప్లవకారులుగా మలిచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

## -ఎంసిపిఐ (యు)నాయకులు

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణలోని మట్టి మనుషులను విప్లవకారులుగా మలిచిన మహోన్నత ఘట్టం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని ఎంసిపిఐ(యూ) గ్రేటర్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ పేర్కొన్నారు. నాటి వాస్తవిక పరిస్థితులలో ప్రజల విరోచిత పోరాట చరిత్రను వక్రీకరించేందుకు ఈ పాలకవర్గ పార్టీలను ప్రభుత్వాలను నాటి పోరాట వారసత్వ చైతన్యంతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న ఆల్విన్ చౌరస్తాలో ఎంసిపిఐయు నాయకులతో కలిసి ర్యాలీ గా వచ్చి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం దగ్గర మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ అధ్యక్షుతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంసీపీఐ యు గ్రేటర్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా రజాకార్ల గుండెలను గోరి కట్టి నైజాం సైన్యాలను మట్టికరిపించి గ్రామాలను విముక్తి చేసి,గ్రామ రాజ్యాలుగా ఏర్పాటు చేసిన ఘనత వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులదన్నారు. దేశంలో స్వాతంత్ర పోరాటం జరుగుతుండగా తెలంగాణలో నిజాం నవాబు రాక్షస పాలనకు వ్యతిరేకంగా దొరల, పెత్తందారుల,దౌర్జన్యాలకు, దోపిడీ, హత్యాచారాల పీడనకు వ్యతిరేకంగా ఎర్రజెండా పార్టీలు మట్టి మనుషులను విప్లవ వీరులను తయారు చేసిన పోరాటమే వీర తెలంగాణ సాయుధ పోరాటమని అన్నారు. కష్టజీవుల, కార్మికుల,రైతు కూలీల రక్తంతో తడిపి ఎరుపెక్కిన చరిత్ర వీరా తెలంగాణ సాయుధ పోరాటమన్నారు. సెప్టెంబర్ 17ను కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ తమ రాజకీయ ప్రయోజనాలను అడ్డుపెట్టుకుని అవకాశ వాదాన్ని ప్రదర్శిస్తున్నారు. బిజెపి దాని మత సంస్థలు పటేల్ సైన్యాల విజయమని విమోచనాన్ని ప్రచారం చేస్తూ తెలంగాణ ప్రజలను పక్కదారి పట్టించే కార్యక్రమానికి పూనుకుందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం గత రెండు దఫాలు అధికారంలో కొనసాగుతూ ఆనాటి ప్రజల చరిత్రను పాఠ్యాంశాలలో కాని, వాస్తవాన్ని ప్రజలకు చెప్పడంలో విఫలమైందన్నారు. సెప్టెంబర్ 17ను సంవత్సరం పాటు జాతి సమాఖ్య దినంగా జరుపుతున్నామని అన్నారు. కేంద్ర,రాష్ట్ర పాలక వర్గాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం మతపరమైన, అవకాశవాద పరమైన విధానాలకు అవలంబించే దానికి ప్రజలు గమనిస్తున్నారు. నాటి వాస్తవిక ప్రజల విరోచిత పోరాట చరిత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ సహాయ కార్యదర్శి టీ అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె సుకన్య,వి. తుకారాం నాయక్,రాష్ట్ర కమిటీ పల్లె మురళి,అంగడి పుష్ప,ఏఐఎఫ్డి డబ్ల్యు మహిళా సంఘ నాయకులు బి.విమల, జి.శివాని, జి.లలిత,అరుణ,పార్టీ డివిజన్ నాయకులు నర్సింగ్ ఇషాక్,శంకర్,శ్రీనివాస్ ఎంవై. కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# టెట్ ఎగ్జామ్ సెంటర్ లో గర్భిణీ మృతి



సంగారెడ్డి(ప్రశ్న న్యూస్) టెట్ పరీక్ష రాసేందుకు వెళ్లిన గర్భిణి రాధిక పరీక్ష కేంద్రంలోనే మృతి చెందింది. ఈ ఘటన పటన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో ఈరోజు ఉదయం జరిగింది. సమయానికి చేరుకోవాలనే తొందరలో పరీక్ష కేంద్రంలోని గదికి చేరుకునేందుకు ఆమె వేగంగా వెళ్లింది.

ఈ క్రమంలో బీపీ ఎక్కువై పరీక్ష గదిలోనే రాధిక పడిపోయింది. హుటాహుటిన రాధికను పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి ఆమె భర్త అరుణ్ తీసుకెళ్లారు. అయితే అప్పటికే రాధిక మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

### చాగణం లలితమ్మ, భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి వైద్య శిబిరం

**- ఓజిలి మండలప్రజలు సద్వినియోగం చేసుకోండి**

**-మేనేజింగ్ డైరెక్టర్ చాగ ణం గౌరిశంకర్**

**- సీఈవో సీతారామ్ నాయుడు**

ఓజిలి (ప్రశ్న న్యూస్) పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రలయం వారి సహకారంతో ఓజిలి మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పా టు చేస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ చాగ ణం గౌరిశంకర్, సీఈవో సీతారామ్ నాయుడు శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలకు సీనియర్ వైద్య నిపుణులైన అనుభవం గల స్పెషలిస్ట్ డాక్టర్ల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పరీక్షలను ఉచితముగా నిర్వహించి అవసరమైన వారికి ఉచితముగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరం నందు పేదలకు వైద్య సహాయం అవసరమైన వారికి అందిస్తామని, దీన్ని ఓజిలి మండలప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.రోగులకు ఉచిత మందులు, కంటి అద్దాలు, అవసరం అయిన వారికి ఉచితంగా ఆపరేషన్ లు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వాజేడు మండలంలో డిఎంహెచ్ఓ అప్పయ్య పర్యటన





వాజేడు (ప్రశ్న న్యూస్) మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండలంలో డెంగు జ్వరాల బారిన పడి నెల రోజులనే నలుగురు మృత్యువాత పడిన సంఘటన చోటుచేసుకుంది.

ఈ విషయం తెలుసుకున్న డీఎంహెచ్ఓ అప్పయ్య వాజేడు మండలంలో పర్యటించారు డేంగు జ్వరంతో గణపురం గ్రామములో గురువారం నాడు కురుసం రజినీ అనే మహిళా మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరమర్శించి రజినీ మృతికి గల కారణాలు తెలుసుకొని రజినీ భర్త హనుమంతు కి మనోధర్యం చెప్పి వారి పిల్లలని పలకరించి రజిని వాళ్ళ అమ్మ ఆరోగ్య స్తితిగతులు తెలుసుకొని గ్రామములో ప్రతి ఇంటిని సందర్శించి చుట్టుపక్కల ప్రాంతాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలి ప్రజలు మండల పరిధిలోని వైద్యశాలలో మెరుగైన వైద్యం అందిస్తున్నారు. డెంగు మలేరియా టైపాయిడ్ రక్త పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు అన్నారు. ఈకార్యక్రమంలో వాజేడు వైద్య అధికారి కొమరం మహేంద్ర హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ కోటిరెడ్డి హెల్త్ అసిస్టెంట్ శేఖర్ ఆశా కార్యకర్తలు రవనమ్మ సరిత గ్రామస్థులు పాల్గోన్నారు.

# వినాయక చవితి వేడుకలకు అనుమతులు తప్పనిసరి

**-ఉత్సవ కమిటీలు నిబంధనలకు తప్పనిసరిగా పాటించాలి**

**-నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**

**-ఓజిలి ఎస్సై డి .ఆదిలక్ష్మి**



ఓజిలి( ప్రశ్న న్యూస్) వినాయక చవితి వేడుకలకు ఓజిలి మండల పరిధిలోని 26పంచాయతీల్లోని అన్ని గ్రామాల్లో వినాయక పందిళ్ళు, మండపాలు ఏర్పాటు చేసుకునే ఉత్సవ నిర్వాహకులు తప్పని సరిగా ముందస్తు పోలీసు అనుమతి పొందాలని ఓజిలి ఎస్ఐ డి.ఆదిలక్ష్మి కోరారు. పోలీస్ స్టేషన్లోని కంట్రోల్ కౌంటర్ నందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలీస్ సేవా కేంద్రంలో దరఖాస్తులు కమిటీలు వివరాలతో అందజేయాలన్నారు.ఈ సందర్భంగా ఓజిలి ఎస్ఐ డి ఆదిలక్ష్మి రాబోయే వినాయక చవితి పండుగను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని పలు కుడళ్ళ వద్ద విగ్రహాలు ఏర్పాటు చేసేవారు పోలీసు శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు వేడుకల్లో డీజే మరియు అశ్లీల డాన్సులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు తూపిలపాలెం సముద్రంలో నిమర్జనం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే అనుమతి ఇస్తామని రాత్రి సమయంలో అనుమతి ఉండదని దీనికి అనుగుణంగా నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు కేంద్రం పనిచేస్తుందన్నారు. ఉత్సవ నిర్వాహకులు, మండపాలు ఏర్పాటు చేసేవారు కచ్చితంగా పోలీసుల అనుమతుల కోసం వారు అందించే నమూనా దరఖాస్తుపై ఉత్సవ కమిటీ పేరు, విగ్రహం పెట్టే ప్రదేశం, తేదీ, విగ్రహం ఎత్తు, నిమజ్జనం తేదీ, ఊరేగింపు తేదీ, నిమజ్జనం చేసే ప్రదేశం అందులో స్పష్టంగా నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ స్థలంలో అయితే స్థానిక సచివాలయంలో ప్రైవేటు స్థలమైతే యజమాని నుంచి అనుమతి తీసుకోవాలని తెలిపారు.

# సమస్యల సాధన ఆందోళనలకు టీజీయంఈయూ మద్దతు: సత్యనారాయణరెడ్డి

హిమాయత్ నగర్ ( ప్రశ్న న్యూస్) తెలంగాణ వైద్యవిధాన పరిషత్ లో నెలకొన్న సమస్యల సాధనలో భాగంగా తెలంగాణ వైద్యవిధాన పరిషత్ ఉద్యోగుల అసోసియేషన్ (జేఏసీ) ఆద్వర్యంలో ఈనెల 21 నుండి 27 వ తేది వరకు జరుప తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలకు ఏఐటీయూసీ అనుబంద సంస్థ అయిన తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ( ఎచ్-1725) పూర్తి మద్దతు ఇస్తుందని రాష్ట్ర అద్యక్షులు సత్యనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆందోళన కార్రక్రమాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైద్యవిధాన పరిషత్ ఆదీనంలోని జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు కమ్యూనిటీ ఆస్పత్రుల ఎదుట ఉదయం హాజరు సమయంలో జేఏసీ తరపున నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నామని సత్యనారాయణ రెడ్డి తెలిపారు. గత గురువారం నాడు హిమాయత్ నగర్ లోని కామ్రెడ్ సత్యనారాయణరెడ్డి భవన్లో తెలంగాణ మెడికల్ ఎంప్లాయూస్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను ఆమోదించారు. వాటిలో ప్రదానంగా వైద్య విధాన పరిషత్ ను వెంటనే రద్దు చేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ గా మార్చాలని, వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు 010 పద్దు కింద ట్రెజరీ ద్వారా జీతాలు ఇవ్వాలని, మెడికల్ కాలేజీలుగా అప్ గ్రేడ్ అయిన తెలంగాణ వైద్యవిధాన పరిషత్ వైద్యశాలల్లోని ప్రమోషన్ పోస్టులను యధావిధిగా ఉంచి ప్రమోషన్స్ సదుపాయం కల్పించాలనితెలంగాణ వైద్యవిధాన పరిషత్ కు అవసరమయే పోస్టులను ఏర్పాటుచేస్తు స్టాఫ్ రిస్ట్రక్చర్ చేయాలని,వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల అందరిని రెగ్యులరైజ్ చేయాలనితెలంగాణ వైద్యవిధాన పరిషత్ ఉద్యోగులకు డియంఈలో విలీనమయేందుకు ఆప్షన్ ఇవ్వాలని, 317 జీఓ అమలు చేసివెంటనే ప్రమోషన్స్ ఇవ్వాలని, ప్రతి జిల్లాకు ఒక డిసిఎచ్ఎస్ పోస్టు చొప్పున 33 జిల్లాలకు క్రియేట్ చెయ్యాలి .9. వైద్య విధాన పరిషత్ లో పదోన్నతులు లేని కేటగిరి ఉద్యోగులకు పదోన్నతి కల్పించాలని, వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ప్రతి నెల మొదటి తారీఖున జీతాలు ఇవ్వాలని, వైద్య విధాన పరిషత్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్ సీని అమలు చేయాలనే డిమాండ్లపై కులంకశంగా చర్చించి వాటి సాధన కోసం వారం రోజుల ఆందోళణ కార్యక్రమాలను నిర్వహిచనున్నామని సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు యం.డి.యూసూప్, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు వి.వేణు కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యధర్శి పి.ఇందిరా శ్రీలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు యంసిఎస్ రాజు, యం యాధయ్య, వి.కరుణాకర్, డిప్యూటి ప్రధాన కార్యదర్శి.శ్రీనివాస్ చారి, రాష్ట్ర కార్యదర్శులు యం.మధుసూధన్ రెడ్డి,బి.సరస్వతి, ఐ. అమృతరావు, బి వెంకటేశ్వర్లు, అర్ జగన్మోహన్ రావ్, రాష్ట్ర కోశాధికారి శాంత్ కుమార్, యూనియన్ నాయకులు వెంకట్ రావు తదితరులు పాల్గోన్నారు.



# బోయిన్ పల్లి మార్కెట్లో పార్కింగ్కి మార్కింగ్ చేసిన టిఎస్స్వ

**యార్డులో పార్కింగ్ స్థలంలోనే వాహనాలు ఆపాలి**

**తెల్లగీత లోపలే బండ్లు నిలుపాలే, లైన్ దాటితే ఫైన్ తప్పదు**

**మార్కెట్కి సంబంధించిన వాహనాలకు భవిష్యత్తులో స్టిక్కర్స్ అందజేస్తారు**

**బయట వాహనాలు యార్డులో పార్కింగ్ చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తాం**

**బోయిన్పల్లి మార్కెట్లో గుర్తు తెలియని వాహనాలు తీసేయాలి టిఎస్స్వ**

**అల్పాహారాన్ని పక్కకు పెట్టి మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న టిఎస్స్వ**

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో రోజుకో కొత్త ఆలోచనతో నూతన కమి టీ దూసుకుపోతుంది.ఈ నెలనాల్గో తారీఖున సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన తలసాని శంకర్ యాదవ్.బోయిన్పల్లి మార్కెట్లో టిఎస్స్వ తన మార్క్ ను చూపించాలి అంటూ అహర్నిశలు కృషి చేస్తున్నారు.ఆరోగ్యం సహకరించకపోయినా అందరి శ్రేయస్సు కోసం నూతన ఆలోచనలతో పదిమంది మెచ్చేలావ్యవహరిస్తున్నారు. మొన్నటి సమావేశంలో ఒక షాపుకి ఓకే యజమాని, ఒకే కిరాయిదారుడు వ్యాపారలావదేవిలు నిర్వహించాలని తలసాని శంకర్ యాదవ్ తన నిర్ణయాన్ని కమిటీ ముందు పెట్టడంతో అందరు అంగీకరించారు .ఈ నూతన ఆలోచన వల్ల మార్కెట్లో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాదన్నారు.అదే విధంగా మరోసరికొత్త అంశంతో తెరమీదకు వచ్చారు టిఎస్స్వ.అదే మిటంటే బోయిన్పల్లి మార్కెట్లో నూట డెబ్బై నాలుగు షాపులు ఉండగా అందులో ఎంతమంది గుమాస్తాలు,హమాలీలు,చాటగాండ్లువిధులు నిర్వహిస్తున్నారో లెక్క తెలుతే ఎంతమంది ద్విచక్ర వాహనాలు ఉపయోగిస్తున్నారో అసలువిషయం బయటపడుతుందంటూ , దీనికి విరుగుడు ఒక్కటే పార్కింగ్ బోర్డు పెట్టడంప్రతి దుకాణంలో ఎందరు పనిచేస్తున్నారో అంతమందికిఏఎంసీ స్టిక్కర్స్ అందజేయాలని తలసాని శంకర్ యాదవ్ వెల్లడించారు.ఈ నేపధ్యంలోటిఎస్స్వ అసోసియేషన్ సభ్యులు సహయ సహకారంతో ఈరోజు ద్విచక్ర వాహనాలునిలుపేచోట సూచిక బోర్డుని ఏర్పాటు చేశారు.ఇలా కొత్త కొత్త సంస్కరణలతో నూతన కమిటీ కార్యకలాపాలు నిర్వహిస్తే భవిష్యత్తులో బోయిన్పల్లి మార్కెట్ రాష్ట్రంలో ఉన్న నూట తొంభై మూడు మార్కెట్లకు ఆదర్శంగా నిలుస్తుంది.బోయిన్పల్లి మార్కెట్ ఆసియా లోనే అతిపెద్ద నెంబర్ వన్ మార్కెట్,అదిగాక నిన్నటిదాకా అత్యధిక ఆదాయం సమకూర్చిన మార్కెట్, ఇప్పుడు సుచి, శుభ్రతకు క్రమబద్దతకు పెద్ద పీఠం వేస్తున్నారుసికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ పెద్దలు.ఏదేమైనా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డులో త్రిమూర్తులు ఏకమై మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు.ఇదే విధంగా ముందుకు పోతేఫలితాలు కూడా భావితరాలకువారసత్వంగా వచ్చే ఆనందాన్ని పంచొచ్చు.గొప్ప విషయం ఏమిటంటే మార్కెట్ పాలకమండలి చైర్ పర్సన్ రాగిరి హారిక,ఉన్నత శ్రేణి అధికారి ఎం.వేంకన్న , సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ వీరందరి కలయిక భవిష్యత్తులో ఓ అద్భుతాన్ని సృష్టించేవింధగా ఒక్కటైన్నారు. అలాగేయార్డులో అక్రమ పార్కింగ్ లను ప్రోత్సాహించం, మార్కెట్ లో విధులు నిర్వహించే వారికికేటాయించిన స్థలంలోనే వాహనాలు నిలుపాలే. బయటవారికి చోటు లేదు. దయచేసిమార్కెట్లో అందరూ సహకరించాలని తలసాని శంకర్ యాదవ్ తనదైన శైలిలోపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్, బోయిన్పల్లి మార్కెట్ కార్యదర్శి ఎం.వెంకన్న, గౌరవ అధ్యక్షులు సోమదేవేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ చంద్రారెడ్డి, వైస్ ప్రెసి డెంట్ బాలమల్లు, మిర్యాలశీను , జాయింట్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, సిహెచ్ హనుమంతురావు ,ట్రెజరీ కృష్ణ, ఆర్గనైజర్ అంజి, బిక్షపతి, రాజు, కమిటీ సభ్యులు ఎన్ఎంసి శ్రీను, చంద్రశేఖర్, సత్యనారాయణ, ఐలేష్ ,సిఎంకే మధు తదితరులుపాల్గొన్నారు.



# జూనియర్ ఎన్టీఆర్ స్పందించకపోవడంపై గుసగుసలు

**విజయవాడ :** చంద్రబాబునాయుడు అరెస్టుపై జూనియర్ ఎన్టీఆర్ స్పందించకపోవడం చర్చనీయాంశమయింది. ఈ అంశంపై తెలుగుదేశం పార్టీ క్లారిటీ ఇచ్చింది. ఎన్టీఆర్ ఎందుకు స్పందించలేదో ఆయననే అడగాలని ఆ పార్టీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. స్పందించాలని తాము ఎవరినీ అడగడం లేదన్నారు. తనను అడిగితే తాను ఏం చెపుతానని అన్నారు. జనసేనతో రాబోయే రోజుల్లో జనసేనతో కలిసి కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. చంద్రబాబు అరెస్ట్ ను జనసేన నేతలు, కార్యకర్తలు ఖండిస్తున్నారని చెప్పారు. టీడీపీ చేపట్టిన దీక్షల్లో జనసేన శ్రేణులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నాయని తెలిపారు.చంద్రబాబును అరెస్టు చేయడంపై అందరూ స్పందిస్తున్నారు కానీ.. జూనియర్ ఎన్టీఆర్ స్పందించకపోవడం చర్చనీయాంశమయింది. ఇది రాజకీయంగా మద్దతు ప్రకటించడం కాదని.. కష్టకాలంలో కుటుంబసభ్యునికి అండగా నిలవడం అని.. చాలా మంది విశ్లేషిస్తున్నారు. అయితే ఎన్టీఆర్ వైపు నుంచి ఎలాంటి స్పందన లేదు. చంద్రబాబును అరెస్ట్ చేసిన తర్వాత ఓ అవార్డు ఫంక్షన్ కు ఆయన దుబాయ్ వెళ్లారు. సోషల్ మీడియాలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ , టీడీపీ ఫ్యాన్స్ మధ్య తరచూ ఫ్యాన్ వార్స్ జరుగుతూ ఉంటాయి.

అయితే ఎన్టీఆర్ చాలా కాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నరని అలాంటి ప్రకటనలు కూడా చేయలేదంటున్నారు. జూనియర్ ఎన్టీఆర్ మామ నార్నే శ్రీనివాసరావు గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు. అయితే ఆ తర్వాత వైసీపీలో పెద్దగా ఎక్కడా కనిపించలేదు. కానీ అంతకు ముందు నుంచే టీడీపీతో జూనియర్ ఎన్టీఆర్ అంటీ ముట్టనట్లుగా ఉంటున్నారు. కుటుంబ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కలిసినప్పుడల్లా ఆప్యాయంగా మాట్లాడుకుంటూ ఉంటున్న దృశ్యాలు వెలుగులోకి వస్తుంటాయి. అయితే రాజకీయ పరమైన సందర్భాల్లో అందరూ స్పందిస్తున్నా జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ మాత్రం స్పందించడం లేదు. ఇది టీడీపీ నేతలకు ఇబ్బందికరంగా మారింది. చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణల విషయంలో ఎన్టీఆర్ అంత సానుకూలంగా లేరని అంటున్నారు. జూనియర్ ఎన్టీఆర్ మౌనాన్ని వైఎస్ఆర్‌సీపీకి చెందిన కొంత మంది నేతలు.. టీడీపీపై ఎదురుదాడికి ఉపయోగించుకుంటున్నారు. ఆర్ఆర్ఆర్ విజయం తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జూనియర్ ఎన్టీఆర్ ఓ సారి సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఏం చర్చించారో ఎవరికీ తెలియదు కానీ.. ఆయన మాత్రం ఎలాంటి ప్రకటనలు చేయలేదు. బీజేపీలో చేరుతారనే ప్రచారం కూడా జరిగింది. అన్ని రాజకీయ అంశాలకూ జూనియర్ ఎన్టీఆర్ దూరంగానే ఉంటున్నారు.

## నీలం మధు రాక కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు

- పటాన్ చెరు బీఆర్ఎస్ టికెట్ పై కేసీఆర్ పునరాలోచించాలి
- ఎమ్మెల్యే టికెట్ నీలం మధు ముదిరాజ్ కు కేటాయించాలి
- సంగారెడ్డి జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ గ్యారాల శ్రీను ఆధ్వర్యంలో చిట్కుల్ నుంచి గణేష్ గడ్డ వరకు పాదయాత్ర
- టికెట్ విషయంలో కేసీఆర్ మనసు మారాలని ప్రార్థన..




నీలం మధు ముదిరాజ్ రాక కోసం ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం కోసం పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలంతా ఎదురుచూస్తున్నారని సంగారెడ్డి జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ గ్యారాల శ్రీను అన్నారు.పటాన్చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ నీలం మధు ముదిరాజ్ గారికి కేటాయించాలని కోరుతూ గ్యారాల శ్రీను ఆధ్వర్యంలో చిట్కుల్ ముదిరాజ్ సంఘానికి చెందిన 30 మంది చిట్కుల్ నుంచి గణేష్ గడ్డ వరకు పాదయాత్ర చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పటాన్ చెరు ఎమ్మెల్యే టికెట్ పై పునరాలోచించాలని డిమాండ్ చేశారు. చాలా సంవత్సరాలుగా నిరంతరం ప్రజలలో ఉంటూ స్వచ్ఛందంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బీఅర్ఎస్ పార్టీకి విధేయుడుగా పనిచేసిన నీలం మధు ముదిరాజ్ కు పటాన్ చెరు టికెట్ కేటాయించాలని కోరారు,65 లక్షల జనాభా గల ముదిరాజ్ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్క టికెట్ కేటాయించకపోవడం సరికాదన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం ప్రజలంతా సబండ వర్గాల నేత నీలం మధు వైపే చూస్తున్నారని నీలం సేవలు తమకు అవసరమని ప్రజలంతా భావిస్తున్నారని వెల్లడించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను పరిగణలోకి తీసుకోని నీలం మధు ముదిరాజ్ కు టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మనసు మారాలని ఆ గణపతి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై కలకాలం ఉండాలని ఆకాంక్షిస్తూ చిట్కుల్ గ్రామం నుంచి గణేష్ గడ్డలోని గణేష్ టెంపుల్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి, నర్సింలు,వెంకటేశ్,సంజీవ్, శ్రీను,స్వామి,శ్రీను, జంగయ్య,నరేష్, రాము,రాజు, విష్ణు,ప్రశాంత్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ఈవో లవన్నకు జైలు శిక్ష, జరిమానా

**అమరావతి** కడప మాజీ మున్సిపల్ కమిషనర్, ప్రస్తుతం శ్రీశైలం ఆలయ ఈవో గా వున్న లవన్నకు నెల రోజులు జైలు శిక్ష, రూ.15 వేల రూపాయల జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ తన ఇంటిని అక్రమంగా కూల్చారంటూ కడపకు చెందిన పద్మావతి బాయీ హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం హైకోర్టులో విచారణకు వచ్చింది. పిటిషనర్ తరపున ప్రముఖ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ పిటిషనర్ ఇంటిని కూల్చివేసి వైఎస్ఆర్సీపీ నాయకుడి ఇంటికి రోడ్డు వేశారంటూ పిటిషన్లో పిటిషనర్ పేర్కొన్నారు. ఈ పిటిషన్ను జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి విచారించారు. అధికారులు తప్పు చేసారని నిర్ధారణ కావడంతో నెల రోజులు జైలు శిక్షతో పాటు రూ.15 వేలు జరిమానా విధిస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది

## అగ్రిగోల్డ్ ఆందోళనపై ఉక్కుపాదం

- సీఎం జగన్ మోసం చేశారని బాధితుల ఆగ్రహం !

**విజయవాడ :** అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఇచ్చిన 'చలో విజయవాడ'పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఎక్కడికక్కడ పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి ఏపీ నలుమూలల నుంచి విజయవాడకు వస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. అగ్రిగోల్డ్ బాధితుల సంఘం నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. రైళ్లలో వస్తున్న వారిని స్టేషన్‌లోనే అరెస్టు చేసి పీఎస్‌కు తరలించారు. అగ్రిగోల్డ్ కస్టమర్లు, ఏజెంట్ల సంఘం నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, కోరాడ రాంబాబు, షరీఫ్ తదితరులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. విజయవాడలోని జింఖానా మైదానంలో శంఖారావం సభకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే బడ్జెట్‌లో రూ. 1150 కోట్లు ఇస్తామని సీఎం జగన్ పాదయాత్రలో హామీ ఇచ్చారు.

మేనిఫెస్టోలనూ పెట్టారు. ప్రభుత్వం ప్రకటించిన మొదటి బడ్జెట్‌లో రూ. 1150 కోట్లు కేటాయించారు కానీ రూపాయి కూడా విడుదల చేయలేదు. తర్వాత బడ్డెట్‌లో రూ. 200 కోట్లు కేటాయించారు కానీ ఖర్చు చేయలేదు. ఆ తర్వాత అగ్రిగోల్డ్ బాధితులకు ఎలాంటి కేటాయింపులు లేవు. అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకునే చర్యలను ప్రభుత్వం నిలిపివేసిందనే ఆందోళన వ్యక్తమవుతోంది. మళ్లీ ఎన్నికలు వస్తున్నా సీఎం జగన్ అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని విమర్శిస్తున్నారు. అగ్రిగోల్డ్‌లో రాష్ట్రానికి చెందిన 19.52 లక్షల మంది డిపాజిట్‌లు, పెట్టుబడులు పెట్టగా, దేశంలోని ఏడు రాష్ట్రాలలో 32 లక్షల మంది బాధితులు ఉన్నారు. రాష్ట్రానికి చెందిన బాధితులకు న్యాయం చేస్తామని గత టిడిపి ప్రభుత్వం, ప్రస్తుత వైసిపి సర్కార్ ఇచ్చిన హామీలు నెరవేరలేదు. అయినప్పటికీ బాధితులు న్యాయపోరాటం చేస్తూనే ఉన్నారు. బాధితులకు రూ.3,964 కోట్లను చెల్లించాలని సిఐడి తేల్చింది. అగ్రిగోల్డ్ సంస్థ 2015 జనవరిలో బోర్డు తిప్పేయడంతో డిపాజిట్‌దారులు, ఏజెంట్లు గుండెపోటుతో ఇప్పటి వరకు 300 మందిపైనే మృతి చెందారు. వారిలో 144 మందికి గత ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించింది. తాము వస్తే రూ. పది లక్షలు చెల్లిస్తామని జగన్ హామీ ఇచ్చారు. కానీ నేటి వరకు ఒక్క పైసా ఇవ్వలేదు. మొత్తం బాధితులలో రూ.20 వేలలోపు డిపాజిట్‌లున్న వారు 10 లక్షల మంది ఉన్నారని అంచనా వేయగా, వారిలో ఆరు లక్షల మందికి ప్రభుత్వం రూ.964 కోట్లను చెల్లించింది. మిగిలిన వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమకాలేదు. వీరిలో ఒక్కొక్కరికి రెండు మూడు బాండ్‌లు ఉన్నప్పటికీ ఒక్క బాండ్‌కే చెల్లింపు చేశారు. రూ.20 వేలపైబడి డిపాజిట్ చేసిన బాధితులు 13.52 లక్షల మంది ఉన్నారు. అగ్రిగోల్డ్ సంస్థకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.35 వేల కోట్ల విలువైన ఆస్తులు ఉన్నట్లు అప్పటి హోంమంత్రి హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత ప్రకటించారు. ఇప్పటికే వాటన్నింటినీ కోర్టుకు అటాచ్ చేశారు. ఆస్తులను వేలం వేసి బాధితులందరికీ డిపాజిట్‌లను చెల్లిస్తామన్న గత,

## చికోటిని అవమానపరచిన బీజేపీ నేతలు

- మండిపడుతున్న ఆర్యవైశ్య నేతలు

**హైదరాబాద్** చికోటి ప్రవీణ్ ని బీజేపీ పార్టీ పిలిచి అవమానించడం పై తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ మండిపడింది. బీజేపీ పార్టీ ఒక్క చికోటి ప్రవీణ్ నే కాదు రాష్ట్రంలో ఉన్న ఆర్యవైశ్యులను అవమానించినట్లుగా భావిస్తున్నాం. బీజేపీ పార్టీకి చికోటి ప్రవీణ్ అవసరం లేకుంటే మా ఆర్యవైశ్య సమాజానికి కూడా బీజేపీ పార్టీ అవసరం లేదు. లక్షలు ఖర్చు పెట్టి ఒడ్డింగ్ లు , ఫ్లెక్సీలు , బ్యానర్ లు పెట్టి వేలది మందితో ర్యాలీ గా బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వస్తే పార్టీ లో జాయిన్ చేసుకోకుండా అవమానించడం దారుణమని అన్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఒక రోజు ముందు అపాయింట్ మెంట్ ఇచ్చి జాయిన్ చేసుకోకుండా అవమానించారు. తక్షణమే కిషన్ రెడ్డి చికోటి ప్రవీణ్ ని పిలిపించుకుని మాట్లాడాలని...లేని పక్షంలో ఆర్యవైశ్యులం అంత ఏకమై బీజేపీ కి వ్యతిరేకంగా ప్రచారం చేస్తామని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు లక్ష్మి నారాయణ గుప్తా హెచ్చరించారు.

## మంత్రి గంగులపై ఫ్లెక్సీలు




**కరీంనగర్** కరీంనగర్ లో వివాదాస్పదంగా ఫ్లెక్సీలు వెలిశాయి. గురువారం కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తానని ప్రకటించడంతో కరీంనగర్ జిల్లా మంత్రి గంగుల కమలాకర్ కు వ్యతిరేకంగా ఈ ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. పలువురు బిజెపి పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. బండి సంజయ్ కరీంనగర్ నుండి పోటీ చేస్తున్నానని ప్రకటించిన నేపథ్యంలో అధికార బీఆర్ఎస్ పార్టీ ఎంఐఎం పార్టీతో జతకట్టిందని ఫ్లెక్సీల సారాంశం. అయితే కొన్నిచోట్ల మున్సిపల్ సిబ్బంది ఈ ఫ్లెక్సీలను తొలగించగా మరికొన్నిచోట్ల ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి.

## మరో సారి హాట్ కామెంట్స్ చేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

**మెదక్** నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మరోసారి హాట్ కామెంట్స్ చేసారు. నర్సాపూర్ సీటు పెండింగ్ లో పెట్టడం నాకే కాదు బీఆర్ఎస్ పార్టీకే అవమానకరమని అన్నారు. ఖచ్చితంగా నర్సాపూర్ నుంచి పోటీలో ఉంటా...నేనే గెలుస్తా.
నాకు నామినేటెడ్ పోస్టులు అవసరం లేదు..నేను ప్రజల మధ్య ఉండే నాయకుణ్ణి. ఇక్కడున్న వారికి నామినేటేడ్ పోస్ట్ ఇచ్చి డిప్యూటీ సీఎం చేయండి నాకు ఇబ్బంది లేదని అన్నారు. నాకు మాత్రం ఎమ్మెల్యే టికెట్ కావాలి. త్వరలో 20 వేల మందితో భారీ బహిరంగ సభ పెడుతా. నా సత్తా ఏంటో చూపిస్తా. నేనేం ఇసుక దందాలు చెయ్యలేదని అయన అన్నారు.

## నిర్మల్‌లో వైద్య కళాశాల ప్రారంభం

- అనందంతో నృత్యం చేసిన మంత్రి అల్లోల

**నిర్మల్** నిర్మల్ జిల్లా కేంద్రంలో 16 కోట్లతో నిర్మించిన వైద్య కళాశాలను ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు వర్చువల్ గా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, కలెక్టర్ వరుణ్ రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. నిర్మల్ లో మెడికల్ కళాశాల సందర్భంగా ఎన్టీఆర్ మినీ స్టేడియం నుండి దివ్య నగర్ లోని మెడికల్ కళాశాల వరకు భారీ శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రలో వైద్య సిబ్బందితోపాటు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తో పాటు నాయకులు కార్యకర్తలు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం మంత్రి మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టమని పేర్కొన్నారు. విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే విద్యను అభ్యసించుకోవచ్చు అన్నారు. ముఖ్యమంత్రి కృషితోనే ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. విద్యార్థులు మెడికల్ కళాశాలను సద్వినియోగం చేసుకొని వైద్యరంగంలో ముందుకు సాగాలన్నారు. అనంతరం దివ్య గార్డెన్ లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పాలాభిషేకం చేశారు.

## టెట్ పరీక్షలో విషాదం

**హైదరాబాద్ :** తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ముగిసింది. పరీక్ష హాళ్లలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాఠశాల విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన మొత్తం 1,139 పరీక్షా కేంద్రాల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో టెట్ పేపర్-1, పేపర్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే పేపర్-1 పరీక్షకు 1,139 కేంద్రాలు ఏర్పాటు చేయగా, 2,69,557 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పేపర్-2 పరీక్షకు 913 పరీక్షా కేంద్రాల్లో 2,08,498 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. అయితే ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన టెట్ ఎగ్జామ్ లో విషాదం చోటుచేసుకుంది. సమయం కంటే ముందే హాజరు కావాలని 8నెలల నిండు గర్భిణీ ఎగ్జామ్ రాసేందుకు పరుగెత్తుకుంటూ వచ్చి ఎగ్జామ్ హాల్లో కుప్పకూలిపోయింది. స్పందించిన సిబ్బంది ఆసుపత్రికి తరలించగా వైద్య పరీక్షలు నిర్వహించి అప్పటికే చనిపోయినట్లు ధ్రువీకరించడంతో విషాదఛాయలు అలుముకున్నాయి.గచ్చిబౌలిలో అరుణ్, రాధిక నివాసం ఉంటున్నారు. రాధిక 8 నెలల గర్భవతి. రాధిక టెట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ అవుతుంది. అయితే ఇవాళ టెట్ ఎగ్జామ్ ఉండటంతో సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు మండలం ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు భర్త అరుణ్ తో కలిసి రాధిక వెళ్లింది. పరీక్షకు వెళ్లే తొందరలో తను ఎనిమిది నెలల గర్భవతి అనే సంగతి మరిచింది. పరిగెత్తుకుంటు పరీక్షా గదికి చేరుకుంది. తన సీటులో కూర్చొంది ఇంతలోనే రాధికకు బీపీ ఎక్కువై, చెమటలొచ్చి పరీక్షా గదిలోనే రాధిక పడిపోయింది. అక్కడున్న విద్యార్థులందరూ భయాందోళనకు గురయ్యారు. రాధిక పడిపోవడం ఉపాధ్యాయులకు చెప్పడంతో రాధికపై నీళ్లు చెల్లిన ప్రయోజనం లేకుండా పోయింది. అక్కడే ఉన్న పోలీసులకు, యాజమాన్యానికి చెప్పడంతో వెంటనే రాధికను పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. రాధికను వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్లు ధ్రువీకరించారు. రాధిక మృతితో భర్త అరుణ్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. ఎగ్జామ్ రాసేందుకు వచ్చిన తన తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎగ్జామ్ హాల్ కు తొందరగా వెళ్లాలనే టెన్షన్ తోనే ఇలా జరిగిందని వాపోయాడు. తన భార్యను కోల్పోయానని వాపోయాడు.

## మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేసిన మంత్రి జగదీష్ రెడ్డి

**సూర్యాపేట** విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి శుక్రవారం నాడు సూర్యాపేట పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణి చేసారు. మంత్రి మాట్లాడుతూ పర్యావరణ హితమైన పట్టణంగా సూర్యాపేటను తీర్చిదిద్దాలి.

తడి పోడి చెత్తలో సూర్యాపేటకు జాతీయస్థాయి గుర్తింపు వచ్చాంది. ప్లాస్టిక్ నివారణ విషయంలో కూడా మనమే ముందు ఉండాలి. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ తో మానవాళికి పెను ప్రమాదం. ప్లాస్టిక్ నివారణకు మన వల్ల చేయగలిగే మేలు చేయాలి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో నీటి కాలుష్యం ఆ నీళ్లతో అనేక రకాల సమస్యలు వస్తాయి. క్యాన్సర్కు ప్రధాన కారణం ప్లాస్టిక్.. గాలి నీరు భూమి ఏదైనా ప్లాస్టిక్ కాలుష్యాన్ని చేస్తుంది. మట్టి విగ్రహాలు మంచిదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ చేస్తున్నామని అన్నారు.

## ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెంలో ఉద్రిక్తత

**ఏలూరు** ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెంలో ఉద్రిక్తత నెలకొంది. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మారంపల్లి నుంచి ద్వారకాతిరులకు టిడిపి శ్రేణులు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రగా వస్తున్న టిడిపి నాయకుల్ని కార్యకర్తలను పోలీసులు అడ్డగించారు. శాంతియుతంగా చేస్తున్న పాదయాత్రను ఎందుకు అడ్డుకుంటున్నారని టిడిపి నాయకులు ప్రశ్నించారు. టిడిపి నాయకులు అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పోలీసులకి టిడిపి నాయకులు మధ్య తీవ్రవాగ్వాదం, తోపులాట జరిగింది. పాదయాత్రను మాత్రం ఆపమని టిడిపి కార్యకర్తలు అంటున్నారు.

## యూట్యూబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవ వేడుకలు

**పెద్దపల్లి** తెలంగాణ యూట్యూబర్స్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మారం తిరుపతి యాదవ్, బత్తుల లక్ష్మయ్య యాదవ్, అమరేందర్, దయానంద్ గాంధీ, మ్యాజిక్ రాజా హాజరయ్యారు. జిల్లాలోని ఒక్కొక్క నియోజకవర్గానికి ఐదుగురు చొప్పున విశిష్ట కళా సేవలు అందించిన వారి కళా నైపుణ్య ప్రతిభకు గాను అసోసియేషన్ నాయకులు సన్మానించి, ప్రశంస పత్రాలు అందజేశారు. కళలను, కళాకారులను ప్రోత్సహిస్తూ భావితరాలకు అందించాలనే సంకల్పంతో యూట్యూబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్, పసులేటి సదయ్య, బడిగల గణేష్ తెలిపారు. కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు దామర శంకరయ్య, జిల్లా అధ్యక్షులు కొమ్ము కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కంది సంపత్, కార్యనిర్వాహక అధ్యక్షులు సాదుల శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు బుర్ర గడ్డ రవికుమార్ గౌడ్, వ్యవస్థాపక సభ్యులు అనిల్ కుమార్, ఎండి బాబా, అట్ల సతీష్, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## లాయర్ సిద్దార్ద్ లూథ్రాపై పిర్యాదు

**విజయవాడ** గురుగోవింద్ సింగ్ వ్యాఖ్యలను ట్విట్టర్ లో పోస్ట్ చేసిన లాయర్ లాయర్ సిద్దార్ద్ లూథ్రాపై పిర్యాదు నమోదయింది. మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేసును వాదిస్తున్న సుప్రీం కోర్టు అడ్వకేట్ ల్ సిద్దార్థ లుత్రా పై రాజమహేంద్రవరం మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశరావు పిర్యాదు చేసారు. న్యాయం జరుగుతుంది అనే నమ్మకం కనుచూపు మేరలో కనిపించనప్పుడు కత్తి అనే ఆయుధం పట్టాల్సిందే అని ట్విట్టర్ లో చేసిన కామెంట్ హింసను ప్రేరేపించేలా ఉందని, దీనిని సుమోటోగా తీసుకుని సిద్దార్థ లుద్రా పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే పిర్యాదు చేసారు.

## ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెంలో ఉద్రిక్తత

**ఏలూరు** ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెంలో ఉద్రిక్తత నెలకొంది. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మారంపల్లి నుంచి ద్వారకాతిరులకు టిడిపి శ్రేణులు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రగా వస్తున్న టిడిపి నాయకుల్ని కార్యకర్తలను పోలీసులు అడ్డగించారు. శాంతియుతంగా చేస్తున్న పాదయాత్రను ఎందుకు అడ్డుకుంటున్నారని టిడిపి నాయకులు ప్రశ్నించారు. టిడిపి నాయకులు అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పోలీసులకి టిడిపి నాయకులు మధ్య తీవ్రవాగ్వాదం, తోపులాట జరిగింది. పాదయాత్రను మాత్రం ఆపమని టిడిపి కార్యకర్తలు అంటున్నారు.

## చంద్రబాబు మధ్యంతర బెయిల్ పిటిషన్పై విచారణ వాయిదా

**విజయవాడ** స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్పై విజయవాడ అనిశా కోర్టులో విచారణ జరిగింది. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్పై విచారణ వాయిదా పడింది. విచారణను ఈ నెల 19కి వాయిదా వాస్తూ విజయవాడ అనిశా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. బెయిల్ పిటిషన్పై వాదనలు వినాలని చంద్రబాబు తరపు న్యాయవాది కోర్టును కోరారు. దీనిపై కౌంటరు దాఖలు చేసేందుకు సీఐడీ తరపు న్యాయవాది సమయం కోరారు.

## అప్పన్న ధ్వజస్తంభంకు స్వర్ణకాంతులు

**విశాఖపట్నం** దక్షిణ భారతదేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామి ధ్వజస్థంభం స్వర్ణకాంతులీనుతుంది. ఇప్పటి వరకు ఈ ధ్వజస్థంభం ఇత్తడి తాపంతో భక్తులకు దర్శనమిచ్చేది. అయితే బంగారు తాపడం చేయించేందుకు ప్రముఖ వస్త్ర, నగల వ్యాపార సంస్థ సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ ముందుకు వచ్చారు. సుమారు 1.8 కేజీల బంగారం (1802 గ్రాములు)తో ఈ ధ్వజస్థంబానికి స్వర్ణతాపడం పనులు పూర్తి చేయించారు. ఇక మీదట అప్పన్న భక్తులకు సింహాద్రినాథుడి ధ్వజస్థంభం దర్శనం బంగారు కాంతులతో కానరానుంది. బుధవారం ఉదయం నుంచి తాపడం పనులు పూర్తి చేశారు. సాయంత్రం ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, పురోహితులు కరి సీతారామాచార్యులు, ఇన్ చార్జ్ ప్రధానార్చక వెంకటరమణాచార్యులు, ఉప ప్రధానార్చకులు నరసింహం ఆచార్యులు, అర్చక పరివారం, వేద పండితులు ఆయా పూజాది కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపించారు. తొలుత విశ్వక్సేన, పుణ్యాహవచనం, మహాసంప్రోక్షణ, షోడసోపచార పూజలు, గరుడ మూలమంత్రం, పంచసూక్తాలతో ప్రత్యేక హోమం నిర్వహించారు.

## టీడీపీ, జనసేనది ఫెవికోల్ బంధం

- మంత్రి జోగి రామేష్

**నందిగామ** జనసేన టీడీపీ పొత్తు పై మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు. టీడీపీ, జనసేన వాళ్ళ బంధం ఫెవికాల్ లాగా అతుక్కుని ఉన్నారు. జనసేన, టీడీపీ 2014 నుంచే కలిసి ఉన్నారు. విడిగా వస్తారని వైసిపి ఎప్పుడూ భావించలేదు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ జనసేన ను చిత్తు చిత్తుగా ఓడిస్తాం. చంద్రబాబు ఆంధ్ర ప్రదేశ్ ను అవినీతి రాష్ట్రం గా మార్చాడు. సూట్ కేసు కంపెనీలు పెట్టి హవాలా రూపంలో వేలకోట్ల రూపాయలు దొడ్డిదారిన తరలిస్తాడని చంద్రబాబు మేధావి అన్నవారే ముక్కుమీద వేలు వేసేలా చేశాడు. చంద్రబాబు కు తగిన శాస్తి జరిగింది ప్రజలు అనుకుంటున్నారు. జగన్ మోహన్ రెడ్డి 4 ఏళ్ళ పరిపాలనలో ప్రజలకు లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు వల్ల ఏం లబ్ధి జరిగిందో చెప్పాలని అన్నారు.

## "గ్రీన్ ఇండియా ఛాలెంజ్" లో పాల్గొన్న ప్రపంచ ప్రఖ్యాత పర్యవరణ వేత్త ఎరిక్ సోల్హీమ్

**హైదరాబాద్** శుక్రవారం నాడు బేగంపేటలో "గ్రీన్ ఇండియా ఛాలెంజ్" సృష్టికర్త, రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ తో కలిసి మొక్కలు నాటిన ఎరిక్ సోల్హీమ్.. అనంతరం మాట్లాడుతూ.. "మనిషి సృష్టించిన కాలుష్యం, కర్బన ఉద్గారాలు, అడవులను నరకడం" ఈ భూమిని అతలాకుతలం చేస్తున్నాయన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో హరితహారం కార్యక్రమం ద్వారా దశాబ్ధ కాలంలోనే 7% శాతం అడవులు పెరగడం అద్భుతమైన విషయం. ఇది ముఖ్యమంత్రి కేసీఆర్ గారి విజనరీ లీడర్ షిప్ కు నిదర్శనం. ఇలాగే దేశంలో ప్రతీ రాష్ట్రం తెలంగాణ స్ఫూర్తిగా.. మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలి. తెలంగాణలో ప్రభుత్వం మాత్రమే కాదు, జోగినిపల్లి సంతోష్ కుమార్ కూడా తన "గ్రీన్ ఇండియా ఛాలెంజ్" కార్యక్రమం ద్వారా కోట్ల మందిని కదిలించారు.. కోట్లాది మొక్కలు నాటించారు. ఆయన ప్రతీరోజు ప్రపంచంలో ఎక్కడో ఓ చోట నిరంతరం మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడుతుంటరనే విషయాన్ని చాలామంది పర్యావరణ మిత్రులు నాతో చెప్పారు. పచ్చదనం పెంపులో వారిది అద్భుతమైన పాత్ర. అంతేకాదు.. వారు ప్లాస్టిక్ నియంత్రణ కోసం కార్యక్రమాల్ని రూపొందించి అమలు చేయడం చాలా సంతోషించదగ్గ విషయం. మన పూర్వీకులెవరు ప్లాస్టిక్ వాడలేదు.. కానీ మనం కావాలని తెచ్చిపెట్టుకున్న ప్లాస్టిక్ భూతం ఇవ్వాల నేలను, మానవాళిని తినేస్తుంది. ఇది ఆగిపోవాలంటే ప్రతీ ఒక్కరు జోగినిపల్లి సంతోష్ కుమార్ కావల్సిన అవసరం ఉంది. నేను ఇవ్వాల ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముగ్గురు పర్యావరణవేత్తలకు "గ్రీన్ ఇండియా ఛాలెంజ్" విసురుతున్నాను. వారితో మొక్కలు నాటించి ప్రపంచవ్యాప్తంగా "గ్రీన్ ఇండియా ఛాలెంజ్" ను విస్తరించేందుకు నా వంతు తోడ్పాటును అందిస్తానంటూ తెలిపిన ఆయన.. ఇంతమంచి కార్యక్రమంలో భాగస్వామ్యం చేసినందుకు జోగినిపల్లి సంతోష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పోడు పోరులో మహిళ బలి

**అశ్వారావుపేట** ఫారెస్ట్ అధికారులకు గిరిజన రైతులకు జరుగుతున్న పోరులో మహిళా రైతు ప్రాణాలు పోయిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో చోటు చేసుకుంది. వారం రోజులుగా ఫారెస్ట్ అధికారులకు గిరిజన రైతులకు జరుగుతున్న భూ పోరాటంలో తీవ్ర విషాదం నెలకొన్నది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలోని నల్లివారిగుడేం పంచాయితి పరిధిలో గత వారం రోజులుగా స్థానిక రైతులు అటవీ భూమిని చదును చేస్తూ ఆ భూమిని తమకు అప్పగించాలి అంటూ ఫారెస్ట్ అధికారులతో పోరాడుతున్నారు. ఈ క్రమంలో గత వారం ఫారెస్ట్ అధికారులు, గిరిజనులు కలిసి అట్టి భూమిని సర్వే చేసి ఎవరిదో తేల్చాలి అంటూ రెవెన్యూ శాఖ అధికారులను కోరారు. అయితే శుక్రవారం నాడు రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టగా ఆ సర్వే తప్పుడు సర్వే అంటూ కొందరు గిరిజనులు అధికారులతో ఘర్షణకు దిగారు. ఈ క్రమంలో మరి కొందరు గిరిజనులు అట్టి భూమిలోని జమాయిల్ చెట్లను నరికుతున్న క్రమంలో అక్కడే ఉన్న మహిళ రైతు బొర్రా తిరుపతమ్మ(50) తలపై జమాయిల్ చెట్టు కూలటంతో మహిళ రైతు తీవ్రంగా గాయపడి అక్కడే అపస్మారక స్థితిలోకి వెళ్లగా ప్రాథమిక చికిత్స కోసం మండల కేంద్ర పరిధిలోని దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రనికి తరలించారు,గాయపడిన మహిళను పరీక్షించిన వైద్యులు అప్పటికే మహిళ పరిస్థితి విషమించడంతో ఖమ్మం తరలించాలి అని సూచించారు,మెరుగైన వైద్యం కోసం తరలిస్తుండగా మార్గమధ్యంలో మహిళ మృతి చెందింది. అప్పటివరకు తమతో ఉన్న మహిళ అనుకొని ప్రమాదంతో మృతిచెందటంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పలాస నియోకవర్గ కేంద్రంలో ఉద్రిక్తత

**శ్రీకాకుళం** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ టీడీపీ నేతలు పలాస కేటి రోడ్లో రీలే నిరాహార దీక్షను చేపట్టారు. దీక్షకు సంఘీభావం తెలపడానికు వచ్చిన మాజీ మంత్రి గౌతు శివాజీను పోలీసులు అదుపులోకు తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. శివాజీను పోలీస్ స్టేషన్ కు తరలించడంతో పలాసలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీస్ స్టేషన్లో శివాజి తీవ్ర అస్వసత్థకు గురైయారు. విషయం తెలియగానే గౌతు శిరీష, టిడిపి నాయకులు. దీక్షా శిబిరం నుండి నినాదాలు చేస్తూ ర్యాలీగా కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కు చేరుకునారు. అస్వస్థతకు గురైన శివాజీను ఆసుపత్రుకు తరలించామని పోలీసులు వెల్లడించారు. శివాజీను ఎక్కడకు తరలించారో చెప్పాలంటూ పోలీస్ స్టేషన్ వద్ద టిడిపి నాయకులు కార్యకర్తలు అందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు భారీగా కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు.

## రాజకీయ వేధింపు

# కేసులు సరికాదు

**– అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**

**ఆశ్వారావుపేట** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి పై ఏపీ ప్రభుత్వం రాజకీయ వేధింపుల కేసులు పెట్టడం సరైన పద్దతి కాదని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ప్రజాస్వామ్యంలో కక్షపూరిత కేసులు సమంజసం కాదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల మద్దతుతో గెలవాలి తప్ప రాజకీయంగా వేధింపులకు గురి చేయడం సరికాదన్నారు. చంద్రబాబు గారి ఏపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరును అయన ఖండించారు తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యుల పైన ప్రతిపక్షాలు నానా రకాలుగా మాట్లాడుతున్న ఇష్టానుసారం ఆరోపణలు, విమర్శలు చేస్తున్న ఎక్కడ రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం లేదని ఏపీలో మాత్రం ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం దారుణం అన్నారు.

# ఇంతకీ కావలి తెదేపా టికెట్టు ఎవరికి

వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కి ప్రత్యర్థిగా ఎవరిని బరిలోకి దించాలో అన్న సందిగ్ధత గత కొన్ని రోజులుగా కావలి నియోజకవర్గంలో ఏర్పడింది. వైకాపా తరపున రెండుసార్లు గెలిచిన రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి ప్రత్యర్థిగా ఎవరిని నిలబెట్టాలోనన్న ఆలోచనలోనే ప్రతిపక్ష పార్టీలు ఉన్నాయి. కావ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత దగుమాటి కృష్ణారెడ్డి అలియాస్ కావ్య కృష్ణారెడ్డి, త్రిపుర కన్స్ట్రక్షన్స్ అధినేత పసుపులటి సుధాకర్ మరియు మాలేపాటి సుబ్బానాయుడు తెదేపా తరపున నియోజకవర్గ టికెట్ కు బరిలో ఉన్నారు. అయినప్పటికీ బీద రవిచంద్ర కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ ఎవరికి ఇవ్వాలో అన్న సందిగ్ధతలో ఉన్నారు. ఒకవైపు మాలేపాటి సుబ్బానాయుడు ఇప్పటివరకు తెదేపా కావలి నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి పార్టీ బాగోగులు చూసుకుంటున్నారు. ఇటీవల రాజమండ్రిలో జరిగిన తెదేపా మహానాడుకి దగుమాటి కృష్ణారెడ్డి భారీ మొత్తంలో విరాళం ఇచ్చారు. ఇదిలా ఉండగా పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సతీసమేతంగా తెదేపా అధ్యక్షుడు మరియు మాజీ ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబునాయుడుని కలిసి తను నియోజకవర్గంలో చేసినటువంటి పలు సేవా కార్యక్రమాలు ఆయనకు వివరించి ఎమ్మెల్యే టికెట్ కోరినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఏది ఏమైనప్పటికీ ఇప్పటికీ కావాలి నియోజకవర్గ తెదేపా అభ్యర్థి ఎవరో ఇంకా తెలియరాలేదు. ఏది ఏమైనప్పటికీ కావలి ఎమ్మెల్యే స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకునేందుకు తెదేపా గట్టి ప్రయత్నాలు చేస్తుంది. మొన్నటి రోజున రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబును కలిసేందుకు వెళ్లిన జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కొనిజేటి పవన్ కళ్యాణ్ వచ్చే ఎన్నికలలో తెదేపా మరియు జనసేన కలసి ఎన్నికలలో పోటీ చేస్తామని తెలిపిన అనంతరం కావలి నియోజకవర్గ ప్రతిపక్ష పార్టీ టికెట్ ఎవరికి ఇస్తారో అన్న ఆకాంక్ష నియోజకవర్గ ప్రజలలో తీవ్రంగా ఏర్పడింది. తెదేపా జనసేన భాజపా కలిసి వచ్చినప్పటికీ కావలిలో ఖచ్చితంగా మరల వైకాపా గెలుస్తుందని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. టికెట్ ఎవరికో గెలిచేది ఎవరో వేచి చూడాలి మరి.
మధ్యాహ్న భోజన కార్మికుల జనరల్ బాడీ సమావేశం

## మధ్యాహ్న భోజనం కార్మికులకు

# తక్షణమే బిల్లు రిలీజ్ చేయాలి

**– కోడిగుడ్ల బిల్లులు, పెంచిన వేతనాలను తక్షణమే ఇవ్వాలి...**

**– సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు డిమాండ్....**




పెనుబల్లి, పెనుబల్లి మండల కేంద్రంలోని స్థానిక చలమాల సూర్యనారాయణ భవనంలో శుక్రవారం పెనుబల్లి మండలం మధ్యాహ్న భోజన కార్మికుల జనరల్ బాడీ సమావేశం తేజ వత్ ధనలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించిన గౌరవ వేతనం మూడువేల రూపాయలను తక్షణమే రిలీజ్ చేయాలని గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న బిల్లులను ఇవ్వకుండా మధ్యాహ్న భోజన కార్మికులు వంటలు చేయాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ఇప్పటికే అప్పుల ఊగుల కోరికపోయిన మధ్యాహ్నం కార్మికుల యొక్క పరిస్థితిని అర్థం చేసుకొని, తక్షణమే పెండింగ్ బిల్లులను రిలీజ్ చేయాలని ఆయన అన్నారు. 13వ తారీఖున హైదరాబాదులో ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన తర్వాత, ఈనెల 28వ తారీకు నాటికి బిల్లులు గనుక రిలీజ్ చేయని పక్షంలో, మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్ళవలసి వస్తుందని ఆయన హెచ్చరిక చేశారు. తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గాయం తిరుపతిరావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు మిట్టపల్లి నాగమణి, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల నాయకులు గరిడేపల్లి లక్ష్మి, చావల నీలమ్మ, బొమ్మకంటి రాధా, బోస్పాటి రాధమ్మ, ఉమా కుమారి, చాట్ల రాజమ్మ, ఉష, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# అనుమతిలేని భవనాలపై చర్యలేవి.?

- అనుమతిలేని భవనాల నిర్మాణంతో ఏటా రూ.కోట్లలో ప్రభుత్వ ఆదాయానికి గండి
- అధికారుల ఎదుటే రోడ్డుపైఅక్రమ నిర్మాణం
- పట్టించుకోని అధికారులు, పత్తలేని టౌన్ ప్లానింగ్ అధికారులు
- అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా ప్రోత్సహిస్తున్న కమిషనర్
- దమ్మాయిగూడ కమిషనర్ కనుసైకిల్ లోనే అవినీతి, అక్రమాలు





**దమ్మాయిగూడ( ప్రశ్న న్యూస్)** నోట్ల రద్దు తర్వాత మన దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో విచ్చలవిడిగా చాలా మంది నిర్మాణాలపై మొగ్గు చూపడంతో గతంలో ఎన్నడూలేని విధంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇందుకు ఉదాహరణ దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న నిర్మాణాలని చెప్పవచ్చు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోఅక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి. అక్రమ నిర్మాణాలు ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని ప్రభుత్వం చెబుతున్నా కొన్ని చోట్ల నిర్మాణాలు మాత్రం అసలు ఆగడం లేదు. అధికార బలం, ధన బలంతో యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. రోడ్డులోనే అక్రమ నిర్మాణాలకు పూనుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా మున్సిపల్ కమిషనర్, అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికార పార్టీకి చెందిన ఓ కార్పొరేటర్ అండదండలతోనే అక్రమార్కులు రెచ్చిపోతున్నారు అని స్థానిక ప్రజలు అంటున్నారు. ఇదే రోడ్డు మార్గంరూటులో నిత్యం మున్సిపల్ అధికారులు, సిబ్బంది రాకపోకలు సాగిస్తుంటారు. ఇంత పెద్ద ఎత్తునా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టనట్లువ్యవహరిస్తున్నారు. రోడ్డులో చేపడుతున్ననిర్మాణాలకు




అధికార పార్టీకి చెందిన ఓ కార్పొరేటర్ అండదండలు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు నిర్మాణం వద్ద కాపలా కాసి మరీ కట్టడాలను నిర్మిస్తున్నారు. సామన్యులు ఇండ్లు నిర్మించుకోవాలంటే రూల్స్ మాట్లాడే దమ్మాయిగూడా మున్సిపల్ అధికారులు, ఇంత పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా నోరు మెదపడం లేదు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతున్నది. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజా క్షేత్రంలో అమీ తుమీ తేల్చుకుంటాం

**– అరెస్టులకు భయపడం – యుద్ధం మొదలైంది**

**– జగన్మోహన్ రెడ్డి ది అరాచక పాలన – బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ**



**బద్వేలు** ప్రజా క్షేత్రంలో అమీ తుమి తేల్చుకుంటాం. అరెస్టులకు ఏమాత్రం భయపడం యుద్ధం మొదలైంది. జగన్మోహన్ రెడ్డి ది అరాచక పాలన. ప్రజలే వైకాపాకు తగిన గుణపాఠం చెబుతారు అని బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. బాబుతో నేను దీక్షలు బద్వేల్ లో మూడవ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం జరిగిన ధర్మాదీక్ష దద్దరిల్లింది దీక్షలకు సిపిఐ సంఘీభావం తెలిపింది. ఆ పార్టీ నాయకులు కూడా దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్ట్ చేయడం జైల్లో ఉంచడం ఎవరు కూడా సహించరని ఆమె అన్నారు. అవినీతిపరుడైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బెయిల్ పై గత 11 సంవత్సరాలుగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడు ను జైల్లో ఉంచడం ప్రజలు జీర్రించు కోలేక పోతున్నారని అన్నారు. 14 సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా పది సంవత్సరాలపాటు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబును రిమాండ్ లో ఉంచడం దేశవ్యాప్తంగా ప్రజలు నిరసనలు వ్యక్తం చేస్తున్నారని ఆమె అన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా రాష్టానికి చీడ పురుగుల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చాడని ఆమె ఆరోపించారు .జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో ఇసుక మాఫియా బెల్ట్ షాపులు గ్రానైట్ దోచుకోవడం మట్టి దోపిడీ జరుగుతుందని అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని దేశంలో ఎక్కడ లేదని ఆమె పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టును జాతీయ నేతలు తీవ్రంగా ఖండించారని ఆమె తెలిపారు. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇంకా పలువురు జాతీయ నేతలతో పాటు తెలంగాణ బిజెపి నేతలు కిషన్ రెడ్డి బండి సంజయ్ తదితర పెద్దలు చంద్రబాబు అరెస్టు పట్ల తీవ్రంగా నిరసన వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే సినీ పరిశ్రమకు సంబంధించి ప్రముఖ నిర్మాత అశ్వని దత్ ప్రముఖ దర్శకుడు కే రాఘవేంద్రరావు నట్టి కుమార్ మురళి మోహన్ తదితరులు చంద్రబాబుకు అండగా నిలబడడంతో పాటు ఆయన అరెస్టు ను తీవ్రంగా ఖండించారని తెలిపారు. జాతీయస్థాయిలో చంద్రబాబు అరెస్టు పట్ల వివిధ పార్టీ నేతలు ఆందోళన ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన పార్టీ కలిసి పని చేస్తాయని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పడం ఆమె స్వాగతించారు కలిసికట్టుగా జరిగే ఎన్నికల్లో ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని ఆమె అన్నారు. సిపిఐ నాయకులు గాలి చంద్ర వీర శేఖర్ బాలు ఆ పార్టీ నాయకులు కూడా దీక్షలో పాల్గొని మాట్లాడా.రు దీక్షలో గోపవరం మండల జెడ్పిటిసి సభ్యుడు కలువాయి జయరాం రెడ్డి మాజీ జడ్పిటిసి సభ్యుడు రమణయ్య గోపవరం మండల ఉపాధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి క్లాస్ 1 కాంట్రాక్టర్ ప్రసాద్ రెడ్డి డాక్టర్ రాజశేఖర్ గోపవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మండల నాయకుడు ఎల్లారెడ్డి ఘట్టో పలువురు మహిళా నేతలు కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు అలాగే పార్టీ నాయకులు వడ్లపూడి నాగభూషణం బిగ్బాస్ బద్వేలు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళరెడ్డి గ్రామీణ అధ్యక్షుడు రవి కుమార్ రెడ్డి పార్టీ నాయకులు సీనియర్ జర్నలిస్టు కెపిఎం భాస్కర్ పిల్లి భాస్కర్ తదితరులు దీక్షలకు మద్దతుగా నిలిచారు

# అవయవ మార్పిడి విధానంలో ముందడుగు..

**న్యూ డిల్లీ :** మనిషి శరీరంలో ఏదైనా అవయవం పనిచేయకపోతే.. వేరే వ్యక్తుల అవయవాన్ని అమరుస్తుంటారు. కుటుంబ సభ్యులు, లేదా ఇతర వ్యక్తులు తమ అవయవాలను దానం చేస్తే వాటిని అవసరమైన రోగులకు అమరుస్తుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో ఇది సాధ్యం కాకపోవచ్చు. ఎందుకంటే అన్ని సందర్భాల్లోనూ అవయవాలు దొరకవు. అదృష్టవశాత్తూ దొరికినా రోగి శరీరానికి సరిపోవు. ఈ క్రమంలోనే చాలా మంది జీవితం అర్ధంతరంగా ఆగిపోతుంటుంది. దీంతో అవయవాల కొరతకు పరిష్కారం కనుగొనేందుకు శాస్త్రవేత్తలు, వైద్యులు కొన్ని ఏళ్లుగా పరిశోధనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవలే జన్యుమార్పిడి చేసిన పంది కిడ్నీ ని మానవ శరీరానికి అమర్చారు. అది ఇప్పుడు సత్ఫలితాన్నిచ్చింది. అమెరికా లో బ్రెయిన్డెడ్ అయిన వ్యక్తికి పంది కిడ్నీ అమర్చగా అది ఎన్నడూ లేని విధంగా ఏకంగా రెండు నెలలపాటు సక్రమంగా పనిచేసింది.

బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తికి అమెరికా వైద్యులు జులై 14వ తేదీన జన్యుమార్పిడి చేసిన పందికిడ్నీని విజయవంతంగా అమర్చారు. నెల రోజులకుపైగా ఆ మూత్రపిండం మనిషి శరీరంలో ఎలాంటి ఇబ్బందీ లేకుండా పనిచేసింది. అయితే, ఆ తర్వాత కిడ్నీ ఉత్పత్తి చేసే మూత్ర పరిణామం తగ్గడంతో.. వైద్యులు రోగనిరోధన ఔషధాలతో దాన్ని తిరిగి సాధారణ స్థితికి తీసుకొచ్చారు. రెండు నెలల అనంతరం అంటే బుధవారం నాడు ఆ కిడ్నీని మనిషి శరీరం నుంచి తొలగించారు. మృతదేహాన్ని అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ట్రాన్స్ప్లాంట్ చేసిన పంది మూత్రపిండం మనిషి శరీరంలో గతంలో కంటే ఎక్కువ రోజులు పనిచేయటం ఇదే మొదటిసారి. ఈ ప్రయోగంతో వైద్య చరిత్రలోనే అవయవ మార్పిడి విధానంలో పెద్ద ముందడుగు పడినట్లైంది. ఈ ప్రయోగం సత్ఫలితాలు ఇవ్వడంతో బతికున్న వ్యక్తులపై కూడా ఈ తరహా ప్రయోగాలు చేసేందుకు వైద్యులు సిద్ధమవుతున్నారు. కాగా, గతేడాది మేరీల్యాండ్ యూనివర్సిటీకి చెందిన వైద్యులు.. చనిపోతున్న ఓ వ్యక్తికి పంది గుండెతో కాపాడే ప్రయత్నం చేశారు. అయితే, అతను రెండునెలలు మాత్రమే ప్రాణాలతో ఉన్నాడు. ఆ తర్వాత పంది గుండె విఫలం కావటంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు.

## మాజీ మంత్రి తుమ్మలతో

# కాంగ్రెస్ ముఖ్యనేతల భేటీ



**హైదరాబాద్** మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో ఏఐసీసీ ఇంచార్జ్ మానిక్ రావ్ ఠాక్రే, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, ప్రచార కమిటీ కో.చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ తదితరులు భేటీ అయ్యారు. హైటెక్ సిటీ మాదాపూర్ లోని మై హోమ్ భుజా లోని తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో భేటీ కొనసాగింది.



## పండుగ వాతావరణాన్ని

# తలపించిన అల్ఫోర్స్ గణేష్ కార్నివల్



**కరీంనగర్** గణపతి పూజ చాలావిశిష్ఠమైనదని, శక్తివంతమైనదని తద్వారా శుభ ఫలాలను అత్యధికంగా పొందుతామనిఅల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ పట్టణం వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్సెక్ట్స్ వేడుకగా వేద మంత్రాల మధ్య ఏర్పాటు చేసినటువంటి మట్టి గణపతే మహా గణపతి, వినాయక చవితి విశిష్ఠత అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగనములో విశేష పూలతో అలంకరించినటువంటి మట్టి గణపతికి పూజా కైంకర్యాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలందరు పర్యావరణ హితంగా మెదలాలని, పర్యావరణ పరిరక్షణే ప్రధాన విధిగా భావించి ముందుకు సాగాలని కోరారు. ఉత్సవాలు అనగానే చాలా మంది ప్రణాళిక లేకుండా వ్యయం చేస్తారని దానిని విస్మరించి ఆధాయ వనరులను పెంపొదించుకునే దిశగా పయనించాలని వారు చెప్పారు. మట్టి విగ్రహాలను పూజించడంవలన ముల్లోకాల్లో పూజలు చేసినంత ఫలితం వస్తుందని పలు పురాణాల్లో స్పష్టంగా లిఖించబడినదని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరుఉత్సవాలలో మట్టి గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షకులుగా ఉండాలని పిలుపునిచ్చారు. నేడు చాలా మందికి అవగాహన లేకపోవటం వలన ఇష్టానుసారంగా ప్రతిమలను ప్రతిష్టిస్తున్నారని గుర్తు చేస్తు ప్రతిష్టించటం చాలా మంచి సూచిక కాని వారు పర్యావరణ ప్రేమికులుగా మట్టితో చేసినవి ప్రతిష్టించాలని సూచించారు. తద్వారా సమాజాన్ని కాలుష్య కొర నుండి కాపాడావచ్చని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం వారు నిర్వహకులకు పారితోషికాలను ప్రకటించాలని, రాయితీలు ఇవ్వాలని కోరారు. నిర్వాహకులు అందరు తప్పనిసరిగా పర్యావరణ పరిరక్షణ నియమాలను పాటించాలని మనవాళికి రక్షణ కవచంగా ఉండాలని కోరారు. సమాజానికి చేయుతనివ్వాటానికై నిర్వాహకుల్లో ఉత్సహం నింపటానికై నేడు పాఠశాలలో మట్టి గణపతి ఉత్సవాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతిని పూజించాలని ప్రకృతి మిత్రునిగా వ్యవహరించాలని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి మాగణపతి మట్టి గణపతి మరి మీది, మట్టి గణపతి శుభఫలాలకు అధిపతి నృత్యాలు చాలా ఆకర్షింపచేశాయి. సదస్సులో భాగంగా విద్యార్థులచేత మట్టిగణపతి కి జై, మట్టి గణపతి ని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం మట్టి గణపతియే మహాగణపతి అని నినాదాలు చేపించి చక్కటి అవగాహన కల్పించారు. వేడుకలను మరింత ఉత్సాహపరిచే విధంగా సుమారు 100 మంది విద్యార్థులు వివిధ దేవతాముర్తుల రుపాల్లో విచ్చేసి భక్తి వాతావరణాన్ని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో చారిత్రక ఘట్టం

ఆయన వివరించారు. ఒకప్పుడు హైదరాబాద్‌కు పరిమితమైన సూపర్‌స్పెషాలిటీ వైద్యం రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు చేరిందని సీఎం కేసీఆర్ చెప్పారు. రాష్ట్రం వచ్చే నాటికి ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 850 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే, నేడు అవి 3,690కి పెరిగాయని తెలిపారు. వరంగల్‌లో త్వరలో అత్యాధునిక వసతులతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందుబాటులోకి వస్తోందని కేసీఆర్ తెలిపారు. దీంతో పాటు నిమ్స్ ఆస్పత్రిని 2000 పడకలకు పెంచుకుంటున్నామని, హైదరాబాద్‌లో టిమ్స్ ఆస్పత్రులు అందుబాటులోకి వచ్చాయని వివరించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయానికి 5 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఉండేవి. ఆ తర్వాత నుంచి గత ఏడాది వరకు కొత్తగా 12 మెడికల్ కాలేజీలను ప్రారంభించారు. తాజాగా మరో 9 కాలేజీలు అందుబాటులోకి వచ్చాయి. దేశంలో ఏ ఏడాది కొత్తగా అందుబాటులోకి వస్తున్న మెడికల్ సీట్లలో 43 శాతం ఒక్క తెలంగాణలోనే ఉన్నాయని మంత్రి హరీష్ రావు తెలిపారు. ఇది దేశ అరోగ్య రంగ చరిత్రలో ఎన్నడూ జరగని అద్భుతమని మంత్రి హరీష్ రావు అన్నారు. సీఎం కేసీఆర్ దార్శనికతతోనే జిల్లాకో ప్రభుత్వ వైద్య కళాశాల అనే కలను రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేస్తోందని ఆయన చెప్పారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ తరహాలో ఇదొక పవిత్ర యజ్ఞం. ఈ కార్యక్రమంలో నాకు కూడా భాగస్వామ్యం దక్కడం అదృష్టంగా భావిస్తున్నా' అని హరీష్ రావు అన్నారు.

## ప్రయోజనాలివే..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రాష్ట్ర ప్రజలు వైద్యం అందక చాలా ఇబ్బందులు పడేవారు. వైద్య విద్య కోసం ఇక్కడి విద్యార్థులు రష్యా, ఉక్రెయిన్, చైనా, ఫిలిప్పైన్స్ తదితర దేశాలకు పెద్ద సంఖ్యలో వెళ్లేవారు. మెడికల్ కోర్సుల కోసం కర్ణాటక, మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలకూ వెళ్లాల్సి వచ్చేది. అనేక వ్యయ ప్రయాసలు ఎదుర్కొనేవారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తేవడం, పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందించడం ఈ రెండింటినీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని హరీష్ రావు తెలిపారు. 'మెడికల్ కాలేజీ ఏర్పాటైందంటే.. అక్కడ 500 నుంచి 600 పడకలతో ఆస్పత్రి అందుబాటులోకి వస్తుంది. దాదాపు 150 మంది ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తారు. మెడికల్ కాలేజీ వల్ల వైద్య విద్య మాత్రమే కాదు పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుతుంది. ఆసిఫాబాద్ లాంటి చోట ఒకప్పుడు ఒక డాక్టర్ ఉంటే గొప్ప. అలాంటిది నేడు 150 మంది అర్హత కలిగిన డాక్టర్లు వస్తున్నారు. అక్కడ ఏటా 150 మంది డాక్టర్లు తయారవుతారు' అని హరీష్ రావు తెలిపారు.

## రాష్ట్రంలో త్వరలో 50వేల పడకలు

ఎక్కడైతే వైద్యారోగ్య వ్యవస్థ పటిష్టంగా ఉంటుందో.. అక్కడ తక్కువ మరణాలు, నష్టాలు సంభవిస్తాయని కేసీఆర్ అన్నారు. దాన్ని స్ఫూర్తిగా తీసుకునే మెడికల్ కాలేజీలతో పాటు అద్భుతమైన ఆస్పత్రులను కూడా తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి లక్ష జనాభాకు 22 ఎంబీబీఎస్ సీట్లు ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఇది తెలంగాణ రాష్ట్రం సాధించిన ఘనతగా తెలిపారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఆస్పత్రులు నిర్మాణం కాబోతున్నాయని త్వరలోనే 50 వేల పడకలకు చేరుకోబోతున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ పై కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కిట్ అంటే నాలుగు సబ్బులు, మూడు వస్తువులు కాదని.. వేజ్ లాస్ ను భర్తీ చేయడమే కేసీఆర్ కిట్ వెనక ఉన్న ఫిలాసఫీ అని కేసీఆర్ స్పష్టం చేశారు. నిరుపేద మహిళలు గర్భం దాల్చిన తర్వాత కూడా కూలీ పనులకు వెళ్తుంటారని వారి ఆరోగ్యాన్ని, శిశువు ఆరోగ్యాన్ని కాపాడే ఉద్దేశంతో మానవీయ కోణంలో తీసుకు వచ్చిందే కేసీఆర్ కిట్ అని తెలిపారు. అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణీలను ఆస్పత్రులకు తీసుకు వచ్చి చికిత్స చేయిస్తున్నామని, డెలివరీ తర్వాత తల్లీబిడ్డలను వారి ఇంటికి తరలిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఇలాంటి సౌకర్యం మరే రాష్ట్రంలోనూ లేదని వెల్లడించారు. కేసీఆర్ కిట్ తో మంచి ఫలితం వచ్చినట్లు కేసీఆర్ తెలిపారు. 2014లో తల్లులు 92 మంది చనిపోతే ఇవాళ 43 కు తగ్గించినట్లు తెలిపారు. శిశు మరణాలను 21కి తగ్గించామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 30 శాతం ప్రసవాలు జరిగేతే ఇప్పుడు 76 శాతానికి పెంచామన్నారు.

# ఆ ఒక్క రాష్ట్రంతో ఇండియా కూటమికి తిప్పలే

కాంగ్రెస్, సీపీఐ మధ్య ఎలాంటి పొత్తు లేదు. తాజాగా ఇండియా కూటమిలో ఈ మూడు పార్టీలు పొత్తు పెట్టుకున్నాయి. ఇలాంటి పరిస్థితిలో ఈ మూడు పార్టీల మధ్య సీట్ల పంపకంలో కొత్త ఇబ్బంది తప్పదని రాజకీయ నిపుణులు అంటున్నారు.లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలనేది ఈ సీట్ల పంపకాల ఉమ్మడి లక్ష్యం. ఎటువంటి భేషాజాలకు పోకుండా ఐకమత్యంగా ఉండి ముందుకు వెళ్తేనే బీజేపీని ఢీకొట్టగలమని భావిస్తున్న కూటమి నేతలు ఈ సారి బలమైన అభ్యర్థులనే పోటీలో నిలబెట్టాలని నిర్ణయించుకున్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమి సమన్వయ కమిటీ మొదటి సమావేశం నిన్న జరిగింది. పార్టీల మధ్య సీట్ల పంపకం, రాబోయే ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. ముంబయి వేదికగా ఇండియా కూటమి మూడోసారి సమావేశమైనప్పుడు ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఎటువంటి భేషాజాలకు పోకుండా ఐకమత్యంగా ఉండి ముందుకు వెళ్తేనే బీజేపీని ఢీకొట్టగలమని భావిస్తున్న కూటమి నేతలు ఈ సారి బలమైన అభ్యర్థులనే పోటీలో నిలబెట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు జరిగిన మొదటి సమన్వయ కమిటీ సమావేశంలో సీట్ల షేరింగ్ మీదే ప్రధానంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.పార్టీలకతీతంగా బలమైన అభ్యర్థులను ఎంపిక చేసి పోటీకి నిలబెట్టడానికి ఈ సమావేశం జరిగింది. 14 మంది సభ్యులతో కూడిన సమన్వయ కమిటీ తీసుకునే నిర్ణయమే ఫైనల్ కానుంది. కూటమిలో ఏ నిర్ణయం అయినా ఈ కమిటీనే తీసుకుంటుంది. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వాన్ని రద్దు చేసి ముందస్తుకు వెళ్తారన్న వార్తల నేపథ్యంలో వీలైనంత తొందరగా అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని ఇండియా కూటమి భావిస్తోంది. ఇప్పటికే మహారాష్ట్ర, బీహార్, తమిళనాడు రాష్ట్రాల్లో అభ్యర్థుల కేటాయింపు దాదాపు పూర్తయినట్లు తెలుస్తోంది. అయితే ఢిల్లీ, పంజాబ్, వెస్ట్ బెంగాల్ సహా ఇతర రాష్ట్రాల్లోని సీట్ల పంపకమే సమన్వయ కూటమికి సవాలుగా మారనుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# విద్యార్థులు గొప్ప డాక్టర్లు కావాలి

ప్రారంభిస్తామని తెలిపారు. ఈ 17 మెడికల్ కాలేజీలు కట్టడం కోసం దాదాపు రూ.8,480 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు సీఎం. ఈ కాలేజీల వల్ల కొత్తగా 2,250 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వస్తాయని మొత్తంగా ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 4,735 సీట్లకు పెరిగిందన్నారు. ఈ ఒక్క ఏడాదే 609 పీజీ సీట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. విద్యార్థులంతా మంచి డాక్టర్లుగా ప్రజలకు ఉపయోగపడాలన్నారు ముఖ్యమంత్రి. తాను ఇదే కోరుకుంటున్నానని అందుకే ఖర్చు ఎంతైనా వెనకాడడం లేదన్నారు. రాబోయే రోజుల్లో వెనకబడిన ప్రాంతాల్లో మెడికల్ కాలేజీలు వస్తాయని గిరిజన ప్రాంతాలతో పాటు వైద్యసదుపాయాలకు దూరంగా మారుమూల ప్రాంతాల్లోనూ మెడికల్ కాలేజీల ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందాలనే ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకొచ్చామన్నారు. హెల్త్ సెక్టార్‌లో 53 వేలమందిని రిక్రూట్ చేశామని.. కొత్తగా 18 నర్సింగ్ కాలేజీలను తీసుకొస్తున్నామన్నారు. ప్రస్తుత కాలేజీల్లో మౌలిక సదుపాయాల్ని మెరుగుపరుస్తామని వైద్య రంగంలో ఖాళీ పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు.

విజయనగరం జిల్లాలోని గాజులరేగ వద్ద సుమారు 70 ఎకరాల స్థలంలో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది.2021లో ఏపీ ప్రభుత్వం ఈ వైద్య కళాశాలను మంజూరు చేసింది. దీని నిర్మాణానికి ఐదు వందల కోట్ల రూపాయలను కేటాయించింది. అదే సంవత్సరం ముఖ్యమంత్రి జగన్ శంకుస్థాపన చేశారు. మొదటి దశలో కళాశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. దీనిలో తరగతి గదులను, ముఖ్యమైన ల్యాబ్‌లను, హాస్టల్ భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కళాశాలకు తొలి ఏడాదికి గాను 150 వైద్య సీట్లు మంజూరు కాగా, ఇప్పటికే సుమారు 114 మంది విద్యార్థులు కళాశాలలో చేరారు. అటు మిగిలిన సీట్ల భర్తీకి ప్రవేశాలు జరుగుతున్నాయి. దాదాపు 117 మంది విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించే విధంగా తాత్కాలికంగా హాస్టల్ భవనాన్ని కూడా సిద్ధం చేశారు.

# ఈడీ కొత్త బాస్‌గారాహుల్ నవీన్

జరిగే వరకు మనీలాండరింగ్ నిరోధక సంస్థ అత్యున్నత పదవిలో ఆయన కొనసాగుతారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రెగ్యులర్ డైరెక్టర్‌ని నియమించే వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు, ఏది ముందుగా అయితే, అప్పటి వరకు రాహుల్ నవీన్ కొనసాగుతారని ప్రభుత్వం నుంచి విడుదలైన ఒక ఉత్తర్వు పేర్కొంది. కాగా, జూలైలో, భారత సుప్రీంకోర్టు ఈడీ చీఫ్ మిశ్రా పదవీకాలాన్ని సెప్టెంబర్ 15 వరకు పొడిగించింది

అయితే తదుపరి పొడిగింపు లేదని స్పష్టం చేసింది. మిశ్రాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చీఫ్‌గా ప్రతిసారీ ఒక సంవత్సరం పాటు సర్వీస్ పొడిగింపును మంజూరు చేస్తూ కేంద్రం చేసిన రెండు నోటిఫికేషన్‌లను "చట్టవిరుద్ధం"గా పరిగణించిన కొద్ది రోజుల తర్వాత సుప్రీంకోర్టు ఆర్డర్ వచ్చింది.
ఆర్థిక చర్యల కార్యదళం(ఎఫ్ఏటీఎఫ్) సమీక్ష కొనసాగుతున్నందున మిశ్రాను అక్టోబర్ 15 వరకు కొనసాగించేందుకు అనుమతించాలని సుప్రీంకోర్టును కేంద్ర ప్రభుత్వం కోరినప్పటికీ అందుకు నిరాకరించింది అత్యున్నత న్యాయస్థానం. చివరకు సెప్టెంబర్ 15 వరకు ఈడీ డైరెక్టర్‌గా ఆయన్ను కొనసాగించేందుకు సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు నేటితో పూర్తయ్యింది. ఈ క్రమంలోనే ఈడీ తాత్కాలిక అధిపతిగా రాహుల్ నవీన్‌ను కేంద్రం నియమించింది.

# కోర్టుకు హాజరైన బండి సంజయ్

హైదరాబాద్ : తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్ ఎన్నిక వివాదంపై బీజేపీ నాయకుడు, ఎంపీ బండి సంజయ్ హైకోర్టులో క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తయింది. అడ్వొకేట్ కమిషనర్ సంజయ్ క్రాస్ ఎగ్జామినేషన్ వాంగ్మూలాన్ని నమోదు చేశారు. సాక్షుల విచారణ, ఆధారాల పరిశీలన కోసం విశ్రాంత జిల్లా జడ్జిని అడ్వొకేట్ కమిషనర్‌గా హైకోర్టు నియమించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం అడ్వొకేట్ కమిషనర్ ఎదుట బండి సంజయ్ గతంలో హాజరై వివరాలు సమర్పించి, వాంగ్మూలం ఇచ్చారు. పిటిషనర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయాలని గంగుల కమలాకర్ తరఫు న్యాయవాది కోరడంతో అడ్వొకేట్ కమిషనర్ అంగీకరించారు. పార్లమెంటు సమావేశాలు, వ్యక్తిగత పనులు, అమెరికా పర్యటన తదితర కారణాలతో క్రాస్ ఎగ్జామినేషన్‌కు పలుమార్లు వాయిదా కోరారు. ఎన్నికల పిటిషన్లు ఆరు నెలల్లో తేల్చాల్సి ఉన్నందున విచారణను ముగిస్తామని కోర్టు చెప్పడంతో 15న బండి సంజయ్ హాజరవుతారని ఆయన న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. దీనిపై అసహనం వ్యక్తం చేసిన హైకోర్టు సైనిక సంక్షేమ నిధికి రూ.50వేలు చెల్లించాలని బండి సంజయ్‌ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు సైనిక సంక్షేమ నిధికి రూ.50వేలు చెల్లించిన సంజయ్ క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తి చేశారు. గంగుల కమలాకర్ ఎన్నిక వివాదంపై విచారణ సెప్టెంబరు 20న జరగనుంది.

## వివాదం ఏంటంటే

2018 తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ స్థానం బీఆర్ఎస్ అభ్యర్థిగా గంగుల కమలాకర్ బీజేపీ అభ్యర్థిగా బండి సంజయ్ పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో బండి సంజయ్ ఓడిపోయారు. గంగుల కమలాకర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయితే ఎన్నికల అఫిడవిట్లో గంగుల కమలాకర్ తప్పుడు సమాచారం ఇచ్చారని హైకోర్టులో బండి సంజయ్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానం విచారణ చేస్తోంది. అలాగే 2019 పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా బండి సంజయ్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ పోటీ చేయగా బండి సంజయ్ విజయం సాధించారు.

## పలు సార్లు వాయిదా హైకోర్టు ఆగ్రహం

ఈ నెల ప్రారంభంలో బండి సంజయ్ అమెరికా పర్యటనకు వెళ్లారు. ఈ మేరకు క్రాస్ ఎగ్జామినేషన్‌కు బండి సంజయ్ హాజరయ్యేందుకు గడువు ఇవ్వాలని ఆయన తరఫున న్యాయవాది కోర్టును కోరారు. పలుమార్లు గడువు కోరడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నికల పిటిషన్లు 6 నెలల్లో తేల్చాల్సి ఉన్నందున విచారణను ముగిస్తామని హైకోర్టు చెప్పడంతో ఇంకొక్క సారి గడువు ఇవ్వాలని బీజేపీ నేత బండి సంజయ్ హాజరవుతారని ఆయన తరఫున న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. అయితే క్రాస్ ఎగ్జామినేషన్కు హాజరుకావాలంటే సైనిక సంక్షేమ నిధికి బండి సంజయ్ రూ.50 వేలు చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది. జులై, ఆగస్టు నెలల్లో హైకోర్టు ఈ కేసుపై విచారణ జరిపింది.

## గంగులకు ఈడీ నోటీసులు

మరోవైపు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కుటుంబసభ్యులకు చెందిన శ్వేత గ్రానైట్స్, శ్వేత ఏజెన్సీస్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇటీవల నోటీసులు జారీ చేశారు. ఫెమా నిబంధనల కింద జరిమానా ఎందుకు విధించకూడదో చెప్పాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. శ్వేతా గ్రానైట్స్, శ్వేత ఏజెన్సీస్ పేరిట గ్రానైట్ కంపెనీలను గంగుల సుధాకర్, గంగుల వెంకన్న నిర్వహిస్తున్నారు. గ్రానైట్స్‌ను చైనాకు ఎగుమతి చేసిన ఈ రెండు కంపెనీలు.. ఫెమా నిబంధనలను ఉల్లంఘించినట్లు ఈడీ అధికారులు తేల్చారు.

# సీట్ల లెక్క తేల్చేస్తారా.? ఎన్నికల యుద్ధం ప్రకటిస్తారా.?

ఈ సమావేశంలో వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పొత్తులతో భాగంగా పోటీ చేయాల్సిన అసెంబ్లీ సీట్లు, ఏయే నియోజకవర్గాల అన్న అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు పవన్ కల్యాణ్ పలు సూచనలు, సలహాలు చేయనున్నారు. రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో పాటు పొలిట్ బ్యూరో సభ్యులు, పీఏసీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు జిల్లాల అధ్యక్షులు పాల్గొంటారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి, కార్యకర్తలపై అక్రమ కేసులు, కౌలు రైతు భరోసా యాత్ర వంటి అంశాలపైనా క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం 4న మంగళగిరిలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో నిర్వహించనున్నారు. టీడీపీతో కలిసే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించిన పవన్ కళ్యాణ్ ఉమ్మడి కార్యాచరణపై జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయబోతున్నారు. టీడీపీ, వైసీపీ జాయింట్ యాక్షన్ కమిటీలో ఎవరెవరు ఉండబోతున్నారనే దానిపైనా ఈ సమావేశంలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. టీడీపీ, జనసేన పొత్తు ఖరారు అవడంతో ఎన్ని సీట్లు డిమాండ్ చేయాలి ? ఎవరెవరు ఎక్కడెక్క పోటీ చేయాలి వంటి అంశాలపై పార్టీ నేతల అభిప్రాయాలను తెలుసుకోనున్నారు. ఇప్పటికే 20 నుండి 25 లోపు ఎమ్మెల్యే సీట్లు, 2 నుండి 3 ఎంపీ సీట్లు జనసేనకు కేటాయించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయ్.రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లి చంద్రబాబును కలిశారు. ఆ తర్వాత మీడియాతో సుదీర్ఘంగా మాట్లాడారు. చంద్రబాబుతో ప్రత్యేక హోదా విషయంలో మాత్రమే విభేదించానన్నారు పవన్ కల్యాణ్. వ్యక్తిగతంగా ఏనాడూ ఘర్షణ లేదని 300 కోట్ల స్కామ్ పేరు చెప్పి మాజీ సీఎంకు అవినీతి మరక అంటగడుతున్నారని మండిపడ్డారు. గుజరాత్‌లో ప్రారంభమైన కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారని, అది హార్డ్‌వేర్‌ను సరఫరా చేస్తుందని, ఏద్నైనా తప్పు జరిగితే ఆ సంబంధిత వ్యక్తులను విచారించాలని అన్నారు. సైబరాబాద్ వంటి సిటీని నిర్మించిన వ్యక్తిని ఇలాంటి కేసులో ఇరికించడం బాధాకరమన్న పవన్, ఈడీ విచారించాల్సిన ఇలాంటి కేసులను రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లోకి తీసుకుందని మండిపడ్డారు. టీడీపీ-జనసేన పొత్తుపై స్పందించిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, చంద్రబాబు భేటీ తరువాత పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమన్నారు. ఇంత కాలం ప్రజల్లో అభిమానులు ఉన్న అనుమానాలు సందేహాలు పటాపంచలు అయ్యాయని చెప్పారు. పవన్ ప్రకటన వైసీపీకీ చరమగీతం పలకడానికి నాందిగా అభివర్ణించారు. జనసేన, తెలుగుదేశం పార్టీలు కలయికతో 160 సీట్లు వస్తాయని నమ్మకం ఉందన్నారు. జనసేన కలయికతో టీడీపీ మరింత బలం పెరుగుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగుదేశం, జనసేన పార్టీ పొత్తు పెట్టుకుంటే 130 స్థానాల్లో గెలుపొందడం ఖాయమన్నారు మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావు. ద్రబాబు అరెస్ట్‌తో టీడీపీకి సానుభూతి పెరిగిందే తప్ప ఒరిగిందేమీ లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ 88 సీట్లలో గెలుపొందడం ఖాయమన్నారు.

# ఆ రెండు బిల్లులు ప్రవేశపెట్టండి

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టాలని సీఎం కేసీఆర్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ అధ్యక్షతన సమావేశమైన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఈమేరకు ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ రెండు బిల్లులపై పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టే దిశగా బీఆర్ఎస్ ఎంపీలు చేపట్టాల్సిన కార్యాచరణ సంబంధిత అంశాలపై పార్లమెంటరీ పార్టీ సుదీర్ఘంగా చర్చించింది. మహిళా సంక్షేమం, బీసీల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని, దేశవ్యాప్తంగా వారి హక్కులను కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికప్పుడు గళాన్ని వినిపిస్తునే ఉంటుందని స్పష్టం చేసింది. అయితే ఈ నేపథ్యంలోనే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో రాజ్యసభ, లోక్‌సభల్లో పార్టీ డిమాండ్లను ఎంపీలు లేవనెత్తాలని సీఎం కేసీఆర్ సూచించారు.
తరతరాలుగా తమ వృత్తులను నిర్వర్తిస్తూ దేశ సంపద సృష్టిలో కీలక భాగస్వాములైన వృత్తి కులాలైన బీసీలకు చట్టసభల్లో సముచిత ప్రాధాన్యత కల్పించాలన్న విషయంపై పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చర్చించారు. ఉత్పత్తిలో భాగస్వాములవుతూ, సమాజానికి సేవలందిస్తూ, దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా వుంటున్న బీసీ కులాలను సామాజిక, విద్య, ఆర్థిక రంగాల్లో ముందుకు నడిపించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం బీసీల అభివృద్ధి సంక్షేమం దిశగా అమలు చేస్తున్న పథకాలు కార్యాచరణ సత్ఫలితాలనిస్తున్నాయని.. అవి దేశానికే ఆదర్శంగా నిలిచాయని భేటీలో వివరించారు. ప్రధానంగా.. రాజకీయ అధికారంలో బీసీల భాగస్వామ్యం మరింత పెంచడం ద్వారా వారి సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని.. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ స్పష్టం చేసింది. అందులో భాగంగా బీసీలకు పార్లమెంటు అసెంబ్లీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాల్సిందేనని ఏకగ్రీవంగా తీర్మానించింది. అయితే.. తెలంగాణ ఏర్పాటైన తర్వాత నిర్వహించిన మొదటి అసెంబ్లీ సెషన్‌లోనే (14 జూన్ 2014) బీసీ రిజర్వేషన్ బిల్లుపై చర్చించి ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపించిందన్న విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసి పంపి తొమ్మిదేళ్లు గడుస్తున్నా బీజేపీ ప్రభుత్వం ఇప్పటికీ మౌనం వహిస్తూనే ఉందన్నారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం వహించకుండా బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి వారికి చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఆమోదం పొందే దిశగా చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రధాని మోదీకి సీఎం కేసీఆర్ లేఖ రాశారు.

సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించినప్పుడే ఏ దేశమైనా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని సీఎం కేసీఆర్ అభిప్రాయపడ్డారు. మహిళల్లో దాగివున్న శక్తిని వెలికితీసి వారికి సహకరిస్తూ అభివృద్ధిలో భాగస్వాములను చేసినప్పుడు మాత్రమే ఏ సమాజమైనా ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు. రాష్ట్రంలో మహిళా సంక్షేమం అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని సమావేశం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మహిళల భాగస్వామ్యాన్ని రాజకీయ అధికారంలో కూడా మరింతగా పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కేంద్రాన్ని డిమాండు చేసింది. అందులో భాగంగా ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటరీ ప్రత్యేక సమావేశాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసే దిశగా బిల్లును ప్రవేశపెట్టాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ సంయుక్త సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ మేరకు ప్రధానికి కేసీఆర్ మరో లేఖ రాశారు.

# స్కిల్ డెవలప్ మెంట్‌లో స్కామ్ జరగలేదని నిరూపిసా

మండిపడ్డారు. కళాశాలల్లోకి పెద్దఎత్తున పోలీసులు చొరబడటం, తరగతులు సస్పెండ్ చేయించి, కళాశాలలకు పోలీసులే సెలవు ప్రకటించడం వెనుక సైకో జగన్ సర్కారు ఆదేశాలే కారణం అన్నారు. నిర్బంధం తీవ్రమైతే తిరుగుబాటు ఉద్ధృతం అవుతుందని గుర్తుంచుకోండి సైకో పాలకులారా అంటూ లోకేష్ ట్వీట్ చేశారు. ఢిల్లీలో లోకేష్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం కావాలని తప్పుడు కేసులో చంద్రబాబును ఇరికించిందని ఆరోపించారు. చంద్రబాబుకు జరిగిన అన్యాయం గురించి చెప్పేందుకే ఢిల్లీ వచ్చినట్టు తెలిపారు. అనినీతి పరులు నీతిపరులను జైలుకు పంపుతున్నారని, 'స్కిల్ డెవలప్‌మెంట్' అంశంలో అవినీతి నిరూపించలేకపోయారని ఆయన అన్నారు. చంద్రబాబుకు డబ్బు అందిందని నిరూపించలేకపోయారని, ఎలాంటి స్కామ్ జరగలేదని తాను నిరూపించగలనని.. అందుకు వైసీపీ నేతలు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. స్కిల్ డెవెలప్మెంట్‌లో అన్ని పత్రాలు చూపించి అవినీతి జరగలేదని నిరూపిస్తానని, అపరిమిత అధికారం అపరిమిత అవినీతికి దారి తీస్తుందని ధ్వజమెత్తారు. చంద్రబాబుకు జరిగిన అన్యాయం గురించి చెప్పడానికే తాను ఢిల్లీ వెళ్లినట్లు లోకేష్ చెప్పారు. ఏపీ ప్రభుత్వం అన్యాయంగా చంద్రబాబును జైలుకు పంపిందని, ఆయనకు జరిగిన అన్యాయన్ని దేశ ప్రజలకు వివరిస్తామన్నారు. జాతీయ స్థాయి నేతలు అందరూ చంద్రబాబుకు మద్దతు తెలిపారని అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం కక్షతోనే బాబును అరెస్ట్ చేసిందని, రిమాండ్‌కు తరలించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సాక్షాలను తారుమారు చేసిందని, దానికి సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎదుర్కొనడానికి చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసి పనిచేయాలని నిర్ణయించారని అన్నారు. సీఐడీ చీఫ్ ఇప్పటి కూడా స్కిల్ డెవెలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు నాయుడు అవినీతికి పాల్పడ్డారని కానీ, కుటుంబం సభ్యుల ఖాతాల్లో డబ్బు జమైనట్లు కానీ నిరూపించలేకపోయారని అన్నారు. ఎందుకుంటే ఈ కేసులో చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులకు ఎటువంటి సంబంధం లేదన్నారు. న్యాయం జరగడం ఆలస్యం అవుతుందే తప్ప అన్యాయం జరగదన్నారు. చంద్రబాబు నాయుడు క్లీన్ చిట్‌తో బయటకు వస్తారని అన్నారు. అవినీతి రహిత నాయకుడికి చిరునామాగా నిలుస్తారని అన్నారు.

## సుప్రీం కోర్టు న్యాయవాదులతో చర్చ

ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు అరెస్టు అనంతరం జరుగుతున్న పరిణామాల వేళ నారా లోకేశ్ ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఆయన గురువారం ప్రత్యేక విమానంలో రాజమండ్రి నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. చంద్రబాబు అరెస్ట్ తరువాత రాష్ట్రంలో పరిస్థితులను జాతీయ స్థాయిలో వివరించేందుకు లోకేశ్ ప్రత్యేకంగా ఢిల్లీకి వెళ్లారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలపై లోకేశ్ జతీయ మీడియాకు వివరించనున్నారు. చంద్రబాబు అరెస్టుపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మీద కూడా దేశవ్యాప్తంగా చర్చ జరిగే విధంగా లోకేశ్ ప్రయత్నాలు చేస్తారని టీడీపీ వర్గాలు వెల్లడించాయి. అంతేకాక, చంద్రబాబుపై అధికార పార్టీ వైఎస్ఆర్ సీపీ పెట్టిన కేసు విషయంలో సుప్రీంకోర్టు న్యాయవాదులను కలిసి కూడా నారా లోకేశ్ చర్చించనున్నారు. అటు పార్లమెంట్ లో సైతం రాష్ట్ర పరిస్థితులు, కక్ష రాజకీయాలను చర్చించేలా టీడీపీ వ్యూహం వేసింది. అందుకోసం చంద్రబాబు అరెస్ట్ పై లోక్ సభలో చర్చ కోసం పార్టీ ఎంపీలతో లోకేశ్ మాట్లాడనున్నారు.

# సుప్రీంలో బిగ్ రిలీఫ్

తెలిపింది. నళిని చిదంబరం విషయంలో కోర్టు తుది తీర్పు ఇచ్చేవరకు విచారణ కోసం ఒత్తిడి చేయవద్దని కోర్టు చెప్పిందని ఇదే తరహా ఆదేశాలను కవితకు కూడా వర్తింప చేయాలన్నారు. మరో కేసులో కస్టమ్స్ యాక్ట్ అంశంలోనూ మహిళలపై కఠినంగా వ్యవహరించవద్దు అని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. మనీలాండరింగ్ చట్టంలో కూడా మహిళలకు రక్షణ కల్పించాలని చెబుతోందని బెయిల్ కోసం ఉద్దేశించిన సెక్షన్ 45లో కూడా మహిళలకు వెసులుబాటు కల్పించాలని ఉందని కవిత తరపు లాయర్ తెలిపారు. కాబట్టి మహిళలను ప్రత్యేక కేటగిరీగానే పరిగణించాల్సి ఉంటుందన్నారు. ఈ అంశంపై తుది ఉత్తర్వులు వెలువడాలి. ఫైనల్ హియరింగ్ కోసం డేట్ ఇవ్వాలని కోరారు. అప్పటి వరకు ఈ సమన్లను వాయిదా వేయాలని కోరారు.అయితే తాము 10 రోజులు ముందుగా చెబుతాం అన్నాం. ఆ మేరకు 10 రోజుల సమయం ఇచ్చామని ఈడీ తెలిపింది. కవిత ఇప్పటికే రెండు పర్యాయాలు విచారణకు హాజరయ్యారు. ఇప్పుడు ఆమె బిజీగా ఉంటే, మరో 10 రోజులు సమయం పొడిగిస్తామని ఈడీ తెలిపింది. అంతే తప్ప సమన్లను నిరవధికంగా వాయిదా వేయడం కుదరదని ఈడీ స్పష్టం చేసింది. అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు విజ్ఞప్తి మేరకు కేసు విచారణ సెప్టెంబర్ 26కు వాయిదా వేస్తున్నామని అప్పటి వరకు సమన్లు వాయిదా వేయాలని మేము రికార్డు చేయాలా అని ధర్మాసనం ఈడీని ప్రశ్నించింది. అవసరం లేదు. మేము వాయిదా వేస్తామని ఈడీ చెప్పింది. దీంతో కవితకు మరో పది రోజుల పాటు ఊరట లభించించినట్లయింది. లిక్కర్ స్కాం కేసులో ఈడీ కవితకు సెప్టెంబర్ 14న మరోసారి నోటీసులిచ్చింది. సెప్టెంబర్ 15న విచారణకు రావాలని ఆదేశించింది. హైదరాబాద్ లోని కవిత ఇంటికి నోటీసులు పంపగా మెయిల్ ద్వారా మరో సెట్ నోటీసులను జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. కవితనీ ఈడీ అధికారులు ఇప్పటికే మూడు సార్లు విచారించారు. మార్చి 16, 20, 21 తేదీల్లో మూడు సార్లు విచారించింది.

# పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి రెడీ

పోయడానికి భారీ మోటర్లను ఉపయోగిస్తున్నారు ఒక్కో మోటరు పంపు సామర్థ్యం 145 మెగావాట్లు ఇలాంటివి ఏకంగా 34 మోటరు పంపులు. రోజుకు 2 టీఎంసీల చొప్పున 60 రోజులపాటు 120 టీఎంసీల నీటిని ఎత్తిపోసేందుకు వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఇంతటి సామర్థ్యం ఉన్న మోటరు పంపులతోపాటు మొత్తంగా రూ.35 వేల కోట్ల అంచనాలతో నిర్మిస్తున్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నడిపేందుకు అదే స్థాయిలో భారీగా విద్యుత్తు అవసరం. 6 దక్షిణ తెలంగాణ జిల్లాలకు, 19 నియోజకవర్గాలకు, 70 మండలాల్లో 1226 గ్రామాలకు కృష్ణా నీళ్లు తరలనున్నాయి.

## పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు ప్రయోజనం

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 7 లక్షల ఎకరాలు,రంగారెడ్డి జిల్లాలో 5 లక్షల ఎకరాలు, నల్లగొండ జిల్లాలో 30 వేల ఎకరాలు మొత్తం 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి, మొత్తం 70 మండలాల్లో 1226 గ్రామాలకు తాగునీరు అందించడానికి ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. నార్లాపూర్ వద్ద 8.51 టిఎంసిలు, ఏదుల వద్ద 6.55 టిఎంసిలు, వట్టెం వద్ద 16.74 టిఎంసిలు, కరివెన వద్ద 17.34 టిఎంసిలు, ఉద్దండాపూర్ వద్ద 15.91 టిఎంసిలు, లక్ష్మీదేవిపల్లి వద్ద 2.80 టిఎంసిలు నిలువ సామర్థ్యంతో 6 జలాశయాలను ప్రతిపాదించారు. ప్రాజెక్టుపై వేసిన కోర్టు కేసుల కారణంగా పనులను రెండు దశలలో పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగింది. మొదటి దశలో తాగునీటి సరఫరా పనులు, రెండో దశలో సాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.తాగునీటి సరఫరా పనులు పూర్తి అయ్యాయి.

## 400 కేవీ సబ్‌స్టేషన్లు, విద్యుత్తు లైన్లు

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి విద్యుత్తు విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ ట్రాన్స్‌కో భారీ ఏర్పాట్లుచేసింది. ఎత్తిపోతల పథకం నడపడానికి నిరంతరాయంగా విద్యుత్తును అందించాలి. ట్రాన్స్‌కో ఆ మేరకు ఏర్పాట్లుచేసింది. ఈ ఎత్తిపోతల పథకంలో ఏదుల సబ్‌స్టేషన్ కీలకమవుతుంది. అంటే చౌరస్తా లాంటిదన్నమాట. భారీ సామ ర్థ్యం ఉన్న మోటరు పంపులను వినియోగిస్తున్నందున వాటిని నడిపించేందుకు అదేస్థాయిలో ఉండే పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. దక్షిణ తెలంగాణలోని ముఖ్యమైన పాలమూరు, రంగారెడ్డి ప్రాంతాల్లో సాగు, తాగు నీటిని అందించడంతోపాటు, పారిశ్రామిక అవసరాలకు కూడా నీటిని అం దించే ఈ కీలకమైన ఎత్తిపోతల పథకాన్ని నిర్దేశించిన లక్ష్యంమేరకు నడిపించేలా విద్యుత్తు సరఫరా వ్యవస్థను పటిష్ఠంగా నిర్మించామని ప్రభుత్వం ప్రకటించింది.

# కేరళలో నిపా వైరస్ కలవరం

మరణించే అవకాశం 2-3 శాతం మాత్రమే ఉండేదని ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ భల్ తెలిపారు. కేరళలో ప్రస్తుతం ఒకే రోగి నుంచి ఈ వైరస్ వ్యాప్తి మొదలైందని చెప్పారు. స్థానికంగా నిపా వైరస్ వ్యాప్తి కట్టడికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అయితే, కేరళలోనే ఈ వైరస్ తరచూ ఎందుకు వెలుగుచూస్తుందనేది తెలియడం లేదన్నారు. 2018లో వ్యాప్తి చెందినప్పుడు గబ్బిలాలతో సంబంధం ఉన్నట్లు కనుగొన్నామని.. అయితే, గబ్బిలాల నుంచి మనుషులకు ఇన్‌ఫెక్షన్ ఎలా సంక్రమిస్తుందో ఖచ్చితంగా తెలియదని రాజీవ్ భల్ తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. వైరస్ వ్యాప్తి వర్షాకాలంలోనే జరుగుతోందని చెప్పారు.
కేరళలో తాజాగా కొయ్‌కోడ్‌కు చెందిన 39ఏళ్ల వ్యక్తికి నిపా పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుత కేసుతో ఈ వైరస్ సోకినవారి సంఖ్య ఆరుకు పెరిగింది. వీరిలో ఇప్పటికే ఇద్దరు మృతి చెందగా.. యాక్టివ్ కేసులు నాలుగుకు చేరాయి. వైరస్ వ్యాప్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఏడు గ్రామ పంచాయతీలను కంటైన్మెంట్ జోన్లుగా ప్రకటించింది. ఇక పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు కూడా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. కాగా, నిపా విషయంలో ఐసీఎంఆర్ వద్ద ప్రస్తుతానికి 10 మంది రోగులకు సరిపడా మాత్రమే మోనోక్లోనల్ యాంటీబాడీ డోసులు ఉన్నాయని ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ తెలిపారు. 2018లో ఆస్ట్రేలియా నుంచి వాటిని తెప్పించామన్నారు. ఇప్పుడు మరో 20 డోసులు సేకరించనున్నామని తెలిపారు. ఇన్ఫెక్షన్ ప్రారంభ దశలోనే ఈ మందు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఇప్పటి వరకు దేశంలో ఎవరికీ ఈ యాంటీబాడీ డోసు ఇవ్వలేదని తెలిపారు. ఇక భారత్ వెలుపల మాత్రం 14 మంది నిపా రోగులకు ఈ యాంటీబాడీలు అందించారని వారంతా కోలుకున్నారని ఆయన వివరించారు. అయితే, యాంటీబాడీ డోసు భద్రత విషయంలో కేవలం ఫేజ్-1 ట్రయల్ మాత్రమే పూర్తయిందని.. అది కూడా విదేశాల్లోనేని రాజీవ్ తెలిపారు. దాని సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో పరీక్షించాల్సి ఉందన్నారు. కేరలలో ఈ యాంటీబాడీ డోసును ఉపయోగించే విషయంలో స్థానిక ప్రభుత్వంతోపాటు వైద్యులు, రోగుల కుటుంబీకులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.



## మంత్రముగ్ధులను చేస్తోన్న

# ప్రగ్యా జైస్వాల్

టాలీవుడ్ సినీప్రియులకు పరిచయం అవసరం లేని పేరు ప్రగ్యా జైస్వాల్. వరుణ్ తేజ్ నటించిన కంచె తో ఈ ముద్దుగుమ్మకు తెలుగులో మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఈ లో తన నటనకు ప్రశంసలు అందుకున్నప్పటికీ ఆఫర్స్ మాత్రం రాలేదు. దీంతో తెలుగులో ఈ బ్యూటీ గ్రాఫ్ కూడా పడిపోయింది. ఆ తర్వాత కొన్నాళ్లు సైలెంట్ అయిన ప్రగ్యా.. నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ తో మరోసారి తెరపై సందడి చేసింది. డైరెక్టర్ బోయపాటి శ్రీను, బాలయ్య కాంబోలో వచ్చిన ఈ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యింది. అటు ప్రగ్యాకు మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఈ తర్వాత మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు ప్రగ్యా. కానీ నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తుంది. పట్టు చీరలు సంప్రదాయం ఉట్టిపడేలా కనిపిస్తూనే.. గ్లామర్ ఫోజులతో నెట్టింట రచ్చ చేస్తుంది. తాజాగా రెడ్ షార్ట్ అనార్కలి సెట్ లో ప్రగ్యా షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెట్టింట వైరలవుతుండగా.. అందం.. మరింత అద్భుతం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. రిధి మెహ్రా డిజైన్ చేసిన రెడ్ షార్ట్ అనార్కలి షరారా సెట్ లో మంత్రముగ్ధులను చేస్తోంది. ఎరుపు, సిల్వర్ దారాలతో కూడిన ఎంబ్రాయిడరీ.. జార్జెట్ ఫుల్ స్లీవ్స్ ఉన్నాయి. డైమండ్ స్టేట్మెంట్ చెవి పోగులు, రింగ్స్ స్టాక్ జత చేసింది. నిషా కళ్లతో క్యూట్ స్మైల్ తో కట్టిపడేసింది ప్రగ్యా జైస్వాల్. నాకు ఇష్టమైన కలర్ రెడ్ అంటూ రాసుకొచ్చింది ప్రగ్యా. ఇలాంటి స్టైలిష్ అండ్ బ్యూటీఫుల్ లుక్స్ లో ప్రగ్యా కనిపించడం మొదటిసారి కాదు.. ఇటీవల శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నటి పసుపు లెహంగా సెట్ లో రాయల్టీ లుక్ లో కనిపించింది. మిర్రర్ వర్క్, స్ట్రింగ్ బ్లౌజ్.. పసుపు, గులాబీ రంగుల ప్రింటెడ్ లెహంగాతో జత చేసింది. రంగు రంగుల సిల్వర్ నెక్లెస్ జత చేసింది. ఇదిలా ఉంటే.. ప్రగ్యా జైస్వాల్ ల్లోకి రాకముందే మోడల్గా కెరీర్ని ప్రారంభించింది. ఆమె 2015 తెలుగు హిస్టారికల్ డ్రామా కంచెతో తొలిసారిగా నటించింది. ఈ చిత్రానికి ఉత్తమ మహిళా అరంగేట్రం ఫిల్మ్ఫేర్ అవార్డును కూడా అందుకుంది. ప్రగ్యా చివరిసారిగా 2022లో విడుదలైన తెలుగు యాక్షన్ డ్రామా సన్ ఆఫ్ ఇండియా చిత్రంలో కనిపించింది.

## పెళ్ళైన గ్లామర్ షోలో

# తగ్గేదే లే..

యాపిల్ బ్యూటీగా ప్రేక్షకుల చేత పిలుపించుకుంది హానిక. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటించిన దేశముదురు తో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఈ అమ్మడు తొలి తోనే ప్రేక్షకులను ఆకర్షించింది. అంతకు ముందు బాలీవుడ్ లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించింది. ఇక దేశముదురు హిట్ అవ్వడంతో అందరు హీరోలు ఈ అమ్మడినే హీరోయిన్ గా కావాలని డిమాండ్ చేశారు. దాంతో ఈ చిన్నదానికి వరుస అవకాశాలు క్యూ కట్టాయి యాపిల్ బ్యూటీగా ప్రేక్షకుల చేత పిలుపించుకుంది హానిక. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటించిన దేశముదురు తో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఈ అమ్మడు తొలి తోనే ప్రేక్షకులను ఆకర్షించింది. అంతకు ముందు బాలీవుడ్ లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించింది. ఇక దేశముదురు హిట్ అవ్వడంతో అందరు హీరోలు ఈ అమ్మడినే హీరోయిన్ గా కావాలని డిమాండ్ చేశారు. దాంతో ఈ చిన్నదానికి వరుస అవకాశాలు క్యూ కట్టాయి దాంతో టాలీవుడ్ లో దాదాపు అందరు యంగ్ హీరోల ల్లో నటించింది హన్సిక. అలాగే తమిళ్ ఇండస్ట్రీలోనూ మంచి ఆఫర్స్ అందుకుంది ఈ బ్యూటీ. అక్కడ కూడా స్టార్ హీరోల ల్లో అవకాశాలు అందుకుంది. ఇక ఈ అమ్మడు ఈ ఏడాది పెళ్లిపీటలతో వివాహబంధంలోకి అడుగుపెట్టింది. పెళ్లితర్వాత హన్సిక తిరిగి ల్లో బిజీ కావాలని చూస్తుంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రకరకాల ఫోటోలు షేర్ చేస్తుంది. తాజాగా మరోసారి గ్లామర్ ఫోటోలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంది. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాను ఊపేస్తున్నాయి. ఈ ఫోటోలకు లైకుల వర్షం కురిపిస్తున్నారు నెటిజన్స్. మరోసారి తన అందంతో ఫిదా చేసింది హన్సిక.

## 'సప్త సాగరాలు దాటి'

# తెలుగులోకి..




మరో కన్నడ బ్లాక్ బస్టర్ సినిమా.. తెలుగులో విడుదలకు సిద్ధమైంది. హీరో రక్షిత్ శెట్టి నటించిన 'సప్త సాగర దాచే ఎల్లో' అనే మూవీని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. కన్నడ, మలయాళ ఇండస్ట్రీల్లో సూపర్ హిట్ అయిన కొన్ని సినిమాలు.. టాలీవుడ్?లో కూడా ఇటీవల భారీ స్థాయిలో వసూళ్లు అందుకున్నాయి. వాటిలో కాంతార, చార్లీ 777, 2018 వంటి సినిమాలు ముందు వరుసలో ఉంటాయి. కన్నడ ఇండస్ట్రీలో చిన్న సినిమాగా విడుదలై భారీ సక్సెస్ అందుకున్న 'హాస్టల్ హుడుగురు బేకాగిద్దరే' అనే మూవీ ఇటీవల తెలుగులో 'హాస్టల్ బాయ్స్' పేరుతో విడుదలై మంచి రెస్పాన్స్ అందుకుటోంది. ఇప్పుడు మరో కన్నడ బ్లాక్ బస్టర్ తెలుగు ప్రేక్షకులకు అలరించేందుకు సిద్ధమైంది. ఇటీవలే రక్షిత్ శెట్టి ప్రొడ్యూస్ చేస్తూ హీరోగా నటించిన 'సప్త సాగర దాచే ఎల్లో' అనే చిత్రం కన్నడలో సూపర్ హిట్ అయింది. రుక్మిణి వసంత హీరోయిన్గా నటించిన ఈ మూవీ.. సెప్టెంబర్ 1న కన్నడలో విడుదలై క్లాసిక్ లవ్ స్టోరీగా నిలిచింది. దర్శకుడు హేమంతరావు సినిమాలో లవ్ స్టోరీని చూపించిన తీరు ఎంతగానో ఆకట్టుకుంది. అంతేకాకుండా ఈ మూవీకి చరణ్ రాజ్ మ్యూజిక్ హైలెట్గా నిలిచింది. ఇప్పుడు ఇదే సినిమాను టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ తెలుగులో రిలీజ్ చేస్తోంది. ఈ మేరకు తాజాగా మూవీ టైటిల్, రిలీజ్ డేట్ను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అనౌన్స్ చేసింది. 'సప్త సాగరాలు దాటి' అనే టైటిల్తో సెప్టెంబర్ 22న తెలుగులో ఈ సినిమాను విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. విడుదలకు కేవలం వారం రోజులు ఉంది కాబట్టి తెలుగులోనూ ప్రమోషన్స్ చేసి ట్రైలర్ రిలీజ్ చేస్తే కచ్చితంగా సినిమాపై మంచి బజ్ క్రియేట్ అయ్యే అవకాశం ఉంది. మరి కన్నడ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుని క్లాసిక్ లవ్ స్టోరీగా పేరు తెచ్చుకున్న ఈ మూవీ తెలుగు ఆడియన్స్ను ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి.

'అతడే శ్రీమన్నారాయణ', '777చార్లీ' వంటి సినిమాలతో తెలుగు ఆడియన్స్కు బాగా దగ్గరయ్యారు కన్నడ హీరో రక్షిత్ శెట్టి. ఒకప్పుడు నేషనల్ క్రష్ రష్మిక మందన మాజీ ప్రియుడుగా టాలీవుడ్ ఆడియన్స్కు పరిచయం ఉన్న ఈ హీరో ఇప్పుడు తన సినిమాలతో హీరోగా తెలుగులోనూ మంచి క్రేజ్ అందుకున్నారు. ఈ హీరో నటించిన ముఖ్యంగా '777 చార్లీ' పాన్ ఇండియాస్థాయిలో ఆకట్టుకుంది. రక్షిత్ శెట్టి నుంచి ఓ సినిమా వస్తుందంటే టాలీవుడ్లోనూ ఆ మూవీపై మంచి హైప్ ఉంటుంది.

## విశాల్ తుప్పరివాలన్ 2

# ఆలస్యమెందుకు?




నేను కాబట్టి తట్టుకున్నాను ఇంకో నిర్మాత అయితే హార్ట్ ఎటాక్తో పోయేవాడు అంటూ ఓ దర్శకుడి మీద సీరియస్ కామెంట్స్ చేశారు కోలీవుడ్ స్టార్ హీరో విశాల్.తనకు హిట్ ఇచ్చిన ఓ దర్శకుడి మీద పీకలదాక కోపంతో ఊగిపోతున్నారు విశాల్. ఇంతకీ ఎవరా దర్శకుడు..? ఏంటా గొడవ అనుకుంటున్నారా..? అయితే వాచ్ దిస్ స్టోరి. విశాల్ హీరోగా తెరకెక్కిన సూపర్ హిట్ మూవీ తుప్పరివాలన్.. నేను కాబట్టి తట్టుకున్నాను ఇంకో నిర్మాత అయితే హార్ట్ ఎటాక్తో పోయేవాడు అంటూ ఓ దర్శకుడి మీద సీరియస్ కామెంట్స్ చేశారు కోలీవుడ్ స్టార్ హీరో విశాల్. తనకు హిట్ ఇచ్చిన ఓ దర్శకుడి మీద పీకలదాక కోపంతో ఊగిపోతున్నారు విశాల్. ఇంతకీ ఎవరా దర్శకుడు..? ఏంటా గొడవ అనుకుంటున్నారా..? అయితే వాచ్ దిస్ స్టోరి. విశాల్ హీరోగా తెరకెక్కిన సూపర్ హిట్ మూవీ తుప్పరివాలన్. తెలుగులో డిటెక్టివ్ పేరుతో రిలీజ్ అయిన ఈ ఇక్కడ కూడా మంచి విజయం సాధించింది. అందుకే వెంటనే ఈ కు సీక్వెల్ను ఎనౌన్స్ చేశారు. తొలి భాగానికి దర్శకత్వం వహించిన మిస్కిన్ దర్శకత్వంలోనే సీక్వెల్ను స్టార్ట్ చేశారు. తొలి భాగం విషయంలో అంతా సవ్యంగానే జరిగినా, సీక్వెల్ విషయంలో మాత్రం హీరో, డైరెక్టర్ మధ్య వివాదాలు మొదలయ్యాయి. దీంతో తుప్పరివాలన్ 2 ప్రాజెక్ట్ను టెంపరరీగా పక్కన పెట్టిన విశాల్, త్వరలో ఓన్ డైరెక్షన్లో ఆ చేస్తానని ఎనౌన్స్ చేశారు. రీసెంట్గా మిస్కిన్తో వివాదంపై మరోసారి స్పందించారు విశాల్. అతనితో వర్క్ చేసే సమయంలో నిర్మాతగా తాను ఎంతో ఇబ్బంది పడ్డానని చెప్పారు. అందుకే ఇక మీద అతడితో కలిసి వర్క్ చేయకూడదని నిర్ణయించుకున్నానని చెప్పారు. మిస్కిన్ ఫైనల్ చేసిన తుప్పరివాలన్ 2 స్క్రిప్ట్కు మార్పులు కూడా చేస్తున్నారు విశాల్. ముందుగా అనుకున్న స్క్రిప్ట్ను పూర్తిగా పక్కన పెట్టేసి... తన స్టైల్ ఆఫ్ ట్రీట్మెంట్తో ఫైనల్ వర్షన్ను రెడీ చేస్తున్నారు. త్వరలోనే ఈ సెట్స్ మీదకు వెళ్లనుంది.

## రూ.15 కోట్ల

# రెమ్యునరేషన్..



'జవాన్' ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికి తెలిసిందే. కింగ్ ఖాన్ షారుక్ ఖాన్ హీరోగా నటించిన ఈ బా దగ్గర సంచలనం సృష్టిస్తుంది. ఈ ఏడాది పఠాన్ తో దిమ్మతిరిగేలా కం బ్యాక్ ఇచ్చిన షారుక్ ఖాన్. ఆ తో వేయి కోట్ల కలెక్షన్స్ సాధించాడు. ఇక ఇప్పుడు జవాన్ అంతకు మించి కలెక్ట్ చేసేలా కనిపిస్తుంది. ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద వందల కోట్ల రూపాయల బిజినెస్ చేస్తోంది. ఈ లో షారుక్ ఖాన్ తోపాటు నయనతార, ప్రియమణి, సన్యా మల్హోత్రా, విజయ్ సేతుపతి , దీపికా పదుకొణె లాంటి స్టార్ కాస్ట్ నటించారు. ఈ లో నయనతార మెయిన్ హీరోయిన్ గా నటించాగా దీపికాపదుకునే అతిథి పాత్రలో కనిపించింది. జవాన్ లో ఆమె నటించింది తక్కువే సేపే అయినా తన నటనతో ఆకట్టుకుంది. అయితే దీపికా ఈ కోసం భారీగా రెమ్యునరేషన్ తీసుకున్నారని టాక్ నడుస్తుంది. 'జవాన్' లో నటించేందుకు దీపికా పదుకొణె రూ.15 కోట్లు తీసుకున్నట్లు ఇటీవల పుట్టుకొచ్చాయి. అయితే ఈ వార్తలను దీపిక ఖండించింది. ఈ కు పారితోషికం తీసుకోలేదని క్లారిటీ ఇచ్చింది. జవాన్ కు ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ తీసుకోలేదని అందుకు కారణాన్ని కూడా తెలిపింది. భారత్ వరల్డ్ కథాంశంతో రూపొందిన చిత్రం '83' లో దీపికా అతిథి పాత్రలో నటించింది. ఈ లో కపిల్ దేవ్ గా దీపికా భర్త రణవీర్ సింగ్ నటించాడు. ఈ లో నటించినందుకు దీపికా రెమ్యునరేషన్ తీసుకోలేదు. దీనికి కారణం కూడా చెప్పింది. దీపికా మాట్లాడుతూ.. నేను 83 లో భాగం కావాలనుకున్నాను. భర్త సక్సెస్లో భాగమయ్యే భార్య పాత్రలో నటించడం నాకు బాగా నచ్చింది. దాని కోసం నేను ఎలాంటి రెమ్యునరేషన్ తీసుకోలేదు అని తెలిపింది. అదే విధంగా షారుక్ ఖాన్, రోహిత్ శెట్టిలకు కూడా పారితోషికం తీసుకోకుండా గెస్ట్ రోల్స్ చేస్తాను' అని దీపిక తెలిపింది. దీపికా పదుకొణె, షారుక్ ఖాన్ ది హిట్ కాంబినేషన్. 'ఓం శాంతి ఓం' లో షారుక్- దీపిక కలిసి నటించారు. 2013లో వచ్చిన సూపర్ హిట్ మూవీ 'చెన్నై ఎక్స్ ప్రెస్'లో దీపిన హీరోయిన్ గా నటించింది. 'హ్యాపీ న్యూ ఇయర్' లో షారుక్-దీపిక కలిసి నటించారు. ఈ ఏడాది వచ్చిన పఠాన్ లోనూ దీపికా షారుక్ కలిసి నటించారు. షారుక్ పై ఉన్న అభిమానంతోనే జవాన్ లో రెమ్యునరేషన్ తీసుకోకుండా చేశాను అని తెలిపింది దీపికా.

## ఓటీటీలోకి వచ్చిన క్రైమ్ థ్రిల్లర్ 'హర్'

చి.ల. సౌ తో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది రుహానీ శర్మ. ఇందులో అంజలి అనే పాత్రలో అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత హిట్: ది ఫస్ట్ కేస్, డర్టీ హరి, నూటొక్క జిల్లాల అందగాడు లతో తెలుగు ప్రేక్షకులకు బాగా చేరువైంది. ప్రస్తుతం వెంకటేశ్ సైంధవ లో కీ రోల్ పోషిస్తోంది. కాగా రుహాని నటించిన లేటెస్ట్ 'హర్- ఛాప్టర్ 1'. క్రైమ్ ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీ జులై 21 న థియేటర్లలో రిలీజైంది. సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ డిస్ట్రిబ్యూట్ చేయడంతో పై హైప్ వచ్చింది. అయితే ప్రమోషన్ కార్యక్రమాలు పెద్దగా నిర్వహించలేదు. దీంతో ఆడియెన్స్ నుంచి పెద్దగా రెస్పాన్స్ కాలేదు. అయితే చూసిన వారంతా కాన్సెప్ట్, థ్రిల్లింగ్ మూమెంట్స్ బాగుందని కాంప్లిమెంట్స్ ఇచ్చారు. అలాగే రుహానీ నటన కూడా బాగుందంటూ కితాబిచ్చారు థియేటర్లలో మోస్తరుగా ఆడిన హర్-ఛాప్టర్ 1 ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. అది కూడా ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండానే. ప్రముఖ ఓటీటీ ప్లాట్ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో హర్ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్ ను కొనుగోలు చేసింది. శుక్రవారం (సెప్టెంబర్ 15) అర్ధరాత్రి నుంచే రుహానీ శర్మ ఓటీటీలోకి వచ్చేసింది. హర్ - చాప్టర్ 1 లో రుహానీ శర్మ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్గా నటించింది. ఆమెతో పాటు వికాశ్ వశిష్ట, ప్రదీప్ రుద్ర, జీవన్ కుమార్, సంజయ్ స్వరూప్, బెనర్జీ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. శ్రీధరర్ స్వరాగమ్ ఈ మూవీకి దర్శకత్వం వహించారు. డబుల్ అప్ మీడియాస్ పతాకంపై రఘు సంకురాత్రి, దీప ఈ చిత్రాన్ని నిర్మించారు. పవన్ స్వరాలు అందించగా.. చాణక్య ఎడిటర్గా, విష్ణు టోగ్రాఫర్గా బాధ్యతలు నిర్వర్తించారు. ఇక కథ విషయానికి వస్తే.. హైదరాబాద్ నగర శివార్లలో వరుసగా రెండు హత్యలు జరుగుతాయి. వీటి గుట్టు తెలుసుకునేందుకు ఏసీపీ అర్చనా ప్రసాద్ (రుహానీ) రంగంలోకి దిగింది.

# ఉప్పల్ ఇండస్ట్రీయల్(ఐల) ఏరియాలో ఏం జరుగుతుంది.?

- అనుమతులు లేకుండా రోడ్డుపై కమర్షియల్ నిర్మాణాలు
- అక్రమ నిర్మాణాలపై ఐల అధికారులు స్పందించరా.?
- అంతా అవినీతి అక్రమాలే డబ్బుకు దాసోహమేనా.?
- కళ్ళముందు అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఐలా అధికారులు పట్టించుకోరా.?
- ఐల అధికారుల అవినీతికి నిదర్శనంగా ఐల ప్రాంతాలలో వ్యాపారాలు





ఐలాలో అవినీతి రాజ్యం

హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్) ఉప్పల్ ఇండస్ట్రీయల్ (ఐలా)లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానిక కార్యాలయంలో ఫిర్యాదులు చేసిన ఇలాంటి స్పందన లేకపోవడంతో జోనల్ కమిషనర్ మాధవి కి ఫిర్యాదులు చేసిన కనీస స్పందన లేకపోవడం అక్రమ దుకాణాలపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. అధికారుల కనుసైగల్లోనే అనుమతులు లేకుండా నిర్మించిన కమర్షియల్ నిర్మాణాల పై ఐల అధికారులు ఎందుకు చర్యలు తీసుకుంటే లేరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని చెప్పుకుంటూ అధికారులు ఆ అక్రమ నిర్మాణం వైపు కూడా చూడడం లేదని ఇప్పటికీ మూడు సార్లు నోటీసులు ఇచ్చి కాలయాపన చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఫిర్యాదు చేసిన ఐల అధికారులు పట్టించుకోవడం లేదంటే ప్రభుత్వం నెలనెలా జీతాల డబ్బులు అక్రమ నిర్మాణం నుంచి కూడా అందే కాడికి ముడుపులు అందుతున్నాయి. కాబట్టి అనుమతులు లేకుండా శ్రీ చైతన్య కాలేజీ ప్రక్కన నిర్మిస్తున్న కమర్షియల్ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన దినపత్రికల్లో కథనాలు వచ్చిన అధికారులు మాత్రం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అయిన ఐల అధికారుల అనుసైగేలోనే భూములు స్వాహా అవుతున్నాయని అక్రమ నిర్మాణాలు అనుమతులు లేని వ్యాపారాలు నడుస్తున్నాయని ఇవన్నీ అధికారులకు సైగల్లోనే నడవడం వెనక లంచాలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆఫీస్ లో ఏసీ గదుల్లో కూర్చుని నోటీసులు ఇచ్చి కాలయాపన చేస్తున్నారని అధికారులే ఇలా అవినీతి అక్రమాలకు పాల్పడితే సామాన్య జనం తప్పు చేయరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.


ఐలాలో అంతం లేని అధికారుల అవినీతి

ఐలాలో అవినీతి రాజ్యం

అధికారులు ఐల నిబంధనలు తుంగలో తొక్కి నోటీసులతో కాలయాపన చేస్తున్న ఎండి, ఉన్నత అధికారులు ఎందుకు చర్యలు తీసుకుంటే లేరని కాలేజీ పక్కన కమర్షియల్ నిర్మాణాలు చేపట్టడంతో విద్యార్థులకు ఇబ్బందిగా మారిందని సాయంత్రం వేళలో ఆ ప్రాంతంలో యువకులు అక్కడ నిలబడి సిగరెట్లు తాగుతూ వచ్చే పోయే విద్యార్థులపై ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారని కాలేజీ యజమాన్యం కూడా పట్టించుకోకుండా ఉంటుందని కాలేజీ పక్కన ఇలాంటి అక్రమ కమర్షియల్ నిర్మాణాలు చేపట్టడం వల్ల అందరికీ ఇబ్బందిగా ఉందని అనుమతులు లేకుండా రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన ఐల అధికారులు వాటిపై చర్యలు తీసుకోకపోవడం కారణమేమిటో వివరించాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఉప్పల్ మున్సిపల్ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేస్తే ఆ పరిధి మాకు రాదని ఐల పరిధిలోకి వస్తుందని చెప్పడంతో అయినా కార్యాలయంలో స్థానికులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆఫీసులో పని చేసే మంజునాథ్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన ఉన్నత అధికారులకు తెలపడం లేదా.? కమిషనర్, జోనల్ కమిషనర్, ఎండి ఐల అధికారులు ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని కూల్చివేతలు చేయకపోవడంతో ఐలలో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు జరుగుతున్నాయని అధికారులే మౌనం వహిస్తే ఫిర్యాదు ఎవరికి చేయాలో తెలియక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. అవినీతి అక్రమాలపై ఐల అధికారులు స్పందిస్తారా.? లేదా.? అని ప్రజలు సందిగ్ధంలో ఉన్నారు.

## ప్రజలకు ఆపద్బాంధవుడు పరివారంతో సహా బాధపడ్డాడు

- వైద్యాధికారితో సహా 200 వైద్య సిబ్బంది గెంటివేత
- తన సిబ్బందిని తరలించడం కోసం తల్లడిల్లిన వైద్యాధికారి



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) మెడికల్ కాలేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అనుమతించకపోవడంతో మనస్థాపం చెంది, తన సిబ్బందితో వెనుదిరిగిన డిఎంహెచ్ఓ సుమన్ మోహన్ రావు. జిల్లా వైద్యాధికారితో సహా దాదాపు 200 వైద్య సిబ్బందిని బయటకి గెంటివేపించిన మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్. జరిగిన ఘటనను చూసిన స్థానికులు అయ్యో పాపం అనడం తప్ప ఏం చేయలేని పరిస్థితి తలెత్తింది. కరోనా ప్రబలుతున్న సమయంలో ప్రాణాలకు తెగించి ఎంతో మందికి ప్రాణదాతలుగా నిలిచిన వైద్యాధికారి తన సిబ్బంది అవమానానికి గురి అవ్వడంతో ప్రజలు విస్మయానికి గురయ్యారు. స్వయానా మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో వైద్యాధికారికి తన సిబ్బందికి జరిగిన ఘోర అవమానానికి ఏ విధంగా స్పందిస్తారో అని ప్రజలు గుసగుసలాడారు. ఏది ఏమైనాప్పటికీ వైద్యాధికారికి సిబ్బందికి జరిగిన అవమానానికి ప్రజలు చింతిస్తున్న తీరును చూస్తే ప్రజలకు ఎంత చేరువయ్యారో స్పష్టమవుతుంది.

## అమ్మానాన్నల కోరిక తీర్చలేకపోయా

- చివరికి రాజకీయ నాయకుడినయ్యా: మంత్రి కేటీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్): వైద్యుడిని కావాలన్న అమ్మ కోరికను, ఐఏఎస్ ఆఫీసర్ కావాలన్న నాన్న కోరికను తీర్చలేకపోయానని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. సిరిసిల్లలో ఏర్పాటు చేసిన వైద్య కళాశాల ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ఈ కామెంట్లు చేశారు. నూతన మెడికల్ కాలేజీ వల్ల తెలంగాణలో ఏటా పది వేల సీట్లు అందుబాటులోకి వచ్చాయని చెప్పుకొచ్చారు. తాను కూడా బైపీసీ విద్యార్థినే అని గుర్తు చేశారు. అయితే తండ్రి తనను ఐపీఎస్ ఆఫీసర్ చేయాలని అనుకున్నారని.. అమ్మ డాక్టర్ చేయాలని కలలు కన్నారని వివరించారు. ఎంసెట్ లో 1600 ర్యాంక్ సాధించినప్పటికీ... ఎంబీబీఎస్ లో సీటు రాలేదని.. ఇప్పుడు అటు డాక్టర్, ఇటు ఐఏఎస్ ఆఫీసర్ ను కాకుండా రాజకీయ నాయకుడిని అయ్యానని అన్నారు. తాను మొదటి సారి అంటే 2009లో సిరిసిల్ల ఎమ్మెల్యే ఎన్నిక అయినప్పుడు.. అక్కడ ఓ డిగ్రీ కాలేజీ ఏర్పాటు కోసం గొడవ జరిగిందని గుర్తు చేశారు.

# ప్రభుత్వ అనుమతులు లేకుండ పాఠశాలల నిర్వాహణ

- 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు అనుమతులు తీసుకుని 10వ తరగతి వరకు క్లాసులు
- ప్రభుత్వ నియమ నిబంధనలు వీరికి వర్తించవా.? - రాజకీయ నాయకుల అండదండలు ఉంటే ఏ పనైనా కానించుకోవచ్చా.?
- అక్రమంగా పాఠశాల నడపాలంటే రాజకీయ పార్టీలో ఉండాల్సిందేనా.? - ఇష్ట రాజ్యాంగ ఫీజుల వసూల్ - విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోరా.?


12 https://prajaprashna.com ప్రజాప్రశ్న

అనుమతులు లేకుండా హై స్కూల్ ఏర్పాటు

- ఇబ్బంది పడుతున్న పదవ తరగతి విద్యార్థులు
- మామూళ్ల మత్తులో విద్యాశాఖ అధికారులు.?
- విద్యాశాఖ అధికారులు చూసీచూడనట్టుగా పాఠశాలలపై కనికరం ఎందుకు?
- వచ్చే ఫీజులో అధికారుల వాటా ఎంత?

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) ఉప్పల్ సర్కిల్లో అనుమతులు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు తెలిపారు. ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు అనుమతులు తీసుకొని పదవ తరగతి వరకు పాఠశాలలు నడుపుతున్నారని విద్యాశాఖ అధికారులు అలాంటి పాఠశాలల పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఫీజులను వసూలు చేస్తూ ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన టీచర్లతో పదవ తరగతి విద్యార్థులకు విద్యాబోధన చేపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. విద్యాశాఖ అధికారులు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఎల్కేజీ, నర్సరీ, యూకేజీ, ప్లే స్కూల్ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు చర్యలు మామూళ్ల తీసుకొని తీసుకోరా.? పాఠశాలలో కనీసం ఫైర్ సేఫ్టీ కానీ పిల్లలు ఆడుకోవడానికి గ్రౌండ్ కానీ ఇలాంటివి ఏమి లేకున్నా రాజకీయ నాయకులు అండదండలతో పాఠశాలలు కొనసాగుతున్నాయన్నారు. ఇస్టారాజ్యాంగ ఫీజులను పెంచుకుంటూ పోతున్నారని రాజకీయ నాయకులకు స్కూల్ యజమానులు పార్టీ మీటింగ్లకు డబ్బులు ఇస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తున్న ఎంఈఓ, డీఈవో కు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదంటే రాజకీయ నాయకులు అండదండలు మెండుగా ఉన్నాయి కాబట్టి ఇష్టారాజ్యంగా పాఠశాలలు అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపస్తున్నారు. పాఠశాలలో పేరెంట్స్ కమిటీ గాని, ఫీజుకు సంబంధించిన విషయాలు కానీ బోర్డు మీద రాయాలని ప్రభుత్వం చెప్పిన పాఠశాలలో ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాలలు నిర్వహించే యజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు ఏదో ఒక పార్టీతో అంతర్గత సంబంధాలు పెంచుకొని తమ అక్రమ పనులు కానిచ్చుకుంటున్నారని విద్య నేర్పే ఉపాధ్యాయులే అనుమతులు లేకుండా పాఠశాల నిర్వహిస్తున్నారంటే వారి విజ్ఞతకే వదిలివేయాలి. ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా నిర్వహిస్తున్న పాఠశాలల పై వెంటనే చర్యలు తీసుకోని మూసివేయాలని స్థానికులు కోరుతున్నారు.




## హైదరాబాద్‌లో బీజేపీ బైక్ ర్యాలీ

పాల్గొన్న తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్): తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో విమోచన దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సికింద్రాబాద్ క్లాక్ టవర్ నుంచి పరకాల అమరధామ వరకు బైక్ ర్యాలీని కిషన్ రెడ్డి ప్రారంభించారు. బీజేపీ ఎన్నికల ఇంచార్జి ప్రకాశ్ జవదేకర్ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. పాఠశాల పుస్తకాల్లో విమోచన పోరాటాన్ని పొందుపరచాలని, సైనికులు మరణించిన స్థలాలను స్మారక చిహ్నాలుగా అభివృద్ధి చేయాలనే డిమాండ్‌తో బీజేపీ బైక్ ర్యాలీ నిర్వహించింది. సికింద్రాబాద్ క్లాక్ టవర్, ఓయూ, తార్నాక, ఉప్పల్, భైరోన్‌పల్లి, ఖిలాషాపూర్, పరకాల మీదుగా బైక్ ర్యాలీ సాగనుంది. ఉస్మానియా యూనివర్సిటీ నుండి పరకాల వరకు బైక్ ర్యాలీ. సాయంత్రం జరిగే బహిరంగ సభలో కిషన్ రెడ్డి పాల్గొంటారు. కిషన్ రెడ్డి బైక్ ర్యాలీ సందర్భంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ బైక్ ర్యాలీలు నిర్వహించింది

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588